# దేవరకొండలో కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని దేవరకొండ 12 వ, అయ్యప్ప నగర్ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలుబుధవారం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ వినోద మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలి అని అలాగే తల్లికి బిడ్డకు స్కిన్ టు స్కిన్ అటాచ్మెంట్ అనేది కల్పించాలి అని, ముర్రుపాల వలన బిడ్డకు వ్యాధినిరోధక శక్తి మరియు జ్ఞాపకశక్తి పెరుగుతుంది, ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి ,తేనే గ్లూకోజ్ వాటర్ లాంటివి పోయకూడదు, బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ లాంటి రోగాలు రాకుండా కాపాడుతుంది తల్లికి బిడ్డకు అనుబంధం కూడా ఏర్పడుతుంది కాబట్టి కుటుంబ సభ్యులు అందరూ కూడా తల్లి బిడ్డకు పాలిచ్చేటప్పుడు ప్రశాంతంగా కూర్చొని ఇచ్చే అవకాశాన్ని కల్పించాలి అని తెలియజేశారు, అలాగే టీచర్స్ అందరు కూడా ఎవరైతే 9 వ నెల నుండి ప్రసవానికి రెడీగా ఉన్నారో వారి యొక్క గృహాన్ని సందర్శించి అవగాహన కల్పించాలి అని తెలియజేశారు.పాల్గొనడం జరిగింది.






# లయన్స్ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ లయన్ నారాయణరెడ్డిని సన్మానించిన ఎస్. రాము చౌహాన్

## వృత్తి పట్ల అంకితభావం కలిగిన వ్యక్తి రాము చౌహాన్

## ఆల్ ఇండియా స్థాయిలో పిఠాపురం బ్రాంచ్ ని తీసుకువెళ్లిన రాము చౌహాన్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ లో ఉత్తమ సేవలు అందించడంతో పాటు సికింద్రాబాద్ డివిజన్ ఏకైక దేవరకొండ బ్రాంచ్ని సిక్స్త్ పిల్లర్ రావడానికి కృషి చేసి దేవరకొండ ఎల్ఐసి లో ఉత్తమ సేవలు అందించారని గతంలో ఆల్ ఇండియాలో పిఠాపురం బ్రాంచ్లో పనిచేస్తూ ఆల్ ఇండియాలో నైన్త్ పిల్లర్ చేసి సత్తా చాటారని అలాగే సికింద్రాబాద్ డివిజన్లో సిక్స్త్ పిల్లర్ సాధించిన ఏకైక బ్రాంచ్ దేవరకొండ అని దేవరకొండ లయన్స్ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ లయన్ నారాయణరెడ్డి అన్నారు. దేవరకొండ నుండి బదిలీ పై హైదరాబాదులోని మలక్ పేట ఎల్ఐసి బ్రాంచ్లో సీనియర్ మేనేజర్ గా పనిచేస్తున్న ఎస్ .రాము చౌహాన్ ఎల్ ఐ సి బ్రాంచ్ ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.లయన్ నల్ల మాద నారాయణరెడ్డి బుధవారం బ్రాంచ్ కార్యాలయంలో ఎస్. రాము చౌహాన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ నారాయణ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి దేవరకొండ లయన్స్ క్లబ్ తో పాటు పట్టణ విశేషాలను అడిగి తెలుసుకున్నారు .



# మైనంపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవం

**దేవరకొండ నీలగిరి వార్త**

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల దినోత్సవం ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తూ తల్లిపాల ప్రాముఖ్యత గర్భిణీలు బాలింతలపై అంగన్వాడి కేంద్రాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ అధికారులు తెలిపారు. మైనంపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ రాంసింగ్ నాయక్ .ఈకార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వెంకట్.పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్, అంగన్వాడీ టీచర్లు కమలమ్మ. బుజ్జి. ఆయా కళ్ళమ్మ ,ఎం ఎల్ హెచ్ పి స్వాతి, ఏఎన్ఎం విద్యావతి ,ఆశ వర్కర్ ధనమ్మ ,గ్రామస్తులు పాల్గొన్నారు




# అంతర్ రాష్ట్ర పుణ్యక్షేత్రాలకు దేవరకొండ ఆర్టీసి డిపో నుండి డీలక్స్ సూపర్ లగ్జరీ బస్సులు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో "పుణ్య క్షేత్ర దర్శిని" పేరుతో తెలంగాణ రాష్ట్రంతో పాటు, అంతర్ రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర లోని ప్రముఖ పుణ్యక్షేత్రాలు, ఆధ్యాత్మిక కేంద్రాలకు ప్రత్యేక డీలక్స్,సూపర్ లగ్జరీ(పుష్ బ్యాక్ సీట్లు) బస్సులు నడిపిస్తున్నట్లు డిపో మేనేజర్ విజయకుమారి తెలిపారు. ప్రస్తుత ఆషాడమాసం,రాబోయే శ్రావణమాసాన్ని పురస్కరించుకొని భక్తులకు ప్రత్యేకంగా పవిత్రమైన ప్రముఖ పుణ్య క్షేత్రాలను అతి తక్కువ సమయంలోనే సందర్శించుకునే అవకాశం కల్పించినట్లు చెప్పారు. అనుభవం కలిగిన డ్రైవర్ లకు ప్రత్యేక శిక్షణతో పంపించనున్నట్లు పేర్కొన్నారు.పుణ్య క్షేత్రాల వివరాలుఆలంపూర్, బీచ్ పల్లి, శ్రీరంగాపురం, జటప్రోలు, సోమశిల, కొల్లాపూర్, సింగోటం. ధర్మపురి, కొండగట్టు, వేములవాడ, కొమురవెల్లి. భద్రాచలం, మల్లూరు, మేడారం, రామప్ప దేవాలయం.కాళేశ్వరం, భద్రకాళి టెంపుల్ (వరంగల్), వేయి స్తంభాల గుడి( హన్మకొండ).పంచ దేవ పహాడ్, మఖ్తల్, మన్యంకొండ, కురుమూర్తి, గంగాపూర్.విజయవాడ, పెద్దపులిపాక, పెనుగొండ, వాడపల్లి.కొల్హాపూర్, జ్యోతిబా, పండరిపూర్, తుల్జాపూర్, గానగాపూర్.మంత్రాలయం, పంచముఖి, దేవసుగూర్, మన్యంకొండ.పై యాత్రలే కాకుండా భక్తుల కోరిక మేరకు కనీసం 30 మంది ఉంటే వారు కోరుకున్న యాత్రా స్థలాలకు బస్సు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అందరికీ అందుబాటు ధరలకు బస్సులు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.దేవరకొండ ప్రాంత భక్తులు, ప్రయాణికులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9848847419 నెంబర్ కి గానీ, డిపోలో కానీ సంప్రదించాలని సూచించారు.



# రేపని అంజయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేపని అంజయ్య 5 రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నేడు వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేపని అంజయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని, కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, కుటుంబానికి అవసరమైన అన్ని విధాలుగా సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.రేపని అంజయ్య పార్టీ కోసం చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, మండల అధ్యక్షుడు మారుపాకుల సురేష్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకుడు మునుకుంట్ల వెంకట్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొర్ర రాంసింగ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, సీనియర్ నాయకుడు వైయస్ కర్ణాకర్, సర్పంచులు నేనావత్ కవిత - లచ్చిరాం, నేనావత్ పాండు, రామావత్ బాబురామ్, జబ్బు అంజి యాదవ్, కోఠి, చరణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గొల్లపల్లి గ్రామంలో రూ.25 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన





## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.

దేవరకొండ మండలం గొల్లపల్లి గ్రామంలో వి బి నిధుల ద్వారా రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు కూడా శంకుస్థాపన చేసి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే గ్రామంలో ఉన్న రోడ్లు, తాగునీటి సమస్యలు, డ్రైనేజీతో పాటు ఇతర స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలపై వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామని, ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, మండ కాంగ్రెస్ అధ్యక్షుడు మారుపాకుల సురేష్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు లోకసాని శ్రీధర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గండు రవి, ఉపసర్పంచ్ దొంతినేని జానకిరామారావు, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు కొర్ర రాంసింగ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, తాటికోల్ సర్పంచ్ చల్లమల విజయ్ మరియు పరిసర గ్రామాల సర్పంచులు, జూలూరు గిరి, కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ గౌని సత్యనారాయణ, సీనియర్ నాయకుడు దొంతినేని వెంకటరమణ, సీనియర్ నాయకుడు వైయస్ కర్ణాకర్, మాజీ ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్ఎస్పి క్యాంపు సెక్టార్లో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

## పాల్గొన్న సూపర్వైజర్ వాణి

**నీలగిరి వార్త / ఆగస్టు 4 / నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్**

మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు సీడీపీఓ పి. వేణుగోపాలరావు ఆదేశాల మేరకు 01నుండి 7-వరకు 2026 వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఎన్నిఎస్పీ క్యాంప్ సెక్టర్ పరిధిలో గల శాంతినగర్ టు అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి తల్లులకు తల్లిపాల విశిష్టత గురించి వివరించడం జరిగింది . బిడ్డకు జన్మనిచ్చిన గంటలోపు వచ్చే ముర్రిపాలలో కొలెస్ట్రాల్ అనే పదార్థం ఉంటుంది కాబట్టి ఇవి శిశువుకు మొదటి టీకా లాగా పనిచేస్థాయని ఈ పాలు తప్పకుండా పిల్లలకు తాపించాలని అలాగే పుట్టినరోజు నుండి ఆరు నెలల వరకు పిల్లలకు ఎటువంటి ఇతరత్న ద్రవాలు పట్టించకుండా కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని వివరించారు ఈ యొక్క కార్యక్రమంలో సూపర్వైజర్ వాణి అంగన్వాడీ టీచర్ నాగలక్ష్మి, అంగన్వాడి హెల్పర్ గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# బిజెపి ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్.**

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ ఆగస్టు 6 నుండి 14 వరకు జరిగే పాద యాత్రలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం అమరారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ తలపెట్టిన పాదయాత్రల గోడ ప్రతిని ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్రలు జరుగుతున్న సందర్భంలో హుజూర్ నగర్ మండలంలో ఆగస్టు 6 నుండి 14 వరకు జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని వారు కోరారు.

కేంద్రంలో బిజెపి ప్రభుత్వ విధానాలు రోజురోజుకు మితిమీరి పోయాయని,ప్రజా కంటక పాలన కొనసాగుతుందని కంబాల శ్రీనివాస్ అన్నారు.ఈ మధ్యకాలంలో అనేకసార్లు ప్రజా పోరాటాలు గెలుస్తున్నాయని,ప్రభుత్వం ఓడిపోతుందని వారన్నారు.గతంలో ఢిల్లీలో రైతాంగ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సుదీర్ఘమైన పోరాటం జరిపి రైతులు గెలుపొందారని, ఈ మధ్యకాలంలో నీట్ పేపర్ లీకేజీ పోరాటం వలన కేంద్ర విద్యా శాఖ మంత్రి నరేంద్ర ప్రధాన్ రాజీనామా వరకు పోరాటం చేసి యావత్ భారతదేశ యువత గెలిచిందని,మరొకసారి ప్రభుత్వాలు ఓడిపోయి ప్రజలు గెలిచినారనే విషయం మరొక్కసారి ఋజువైందని, భారతదేశంలో ప్రభుత్వం మార్పు తప్పదని,ఈ మధ్య



జరిగిన ఎన్నికలు కూడా మరొక్కసారి ఋజువు చేశాయని అన్నారు. ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలని,ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించాలని,సార్వత్రిక విద్య,ఆరోగ్యం అందుబాటులోకి తేవాలని,మహిళా రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని, పంటలకు కనీసం మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని,కార్మిక హక్కులను పరిరక్షించాలనే డిమాండ్లతో జరిగే పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు, లక్కవరం శాఖ కార్యదర్శి రణపొంగు శాంసన్,రాంరెడ్డి,కందుల వీరస్వామి,తోట అచ్చయ్య,బ్రహ్మం,సీతయ్య,జక్కుల రమణ,బాలకోటి తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ

## విద్యార్థి దశ నుంచే ఎన్నికలపై అవగాహన అవసరం

**మోడల్ స్కూల్‌లో విద్యార్థి ప్రతినిధుల ఎన్నికలు..**

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: ఆగస్టు 05**

మునగాల:ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రాముఖ్యతను విద్యార్థులు చిన్ననాటి నుంచే తెలుసుకోవాలని,నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో అకాడమిక్ యాక్టివిటీలో భాగంగా విద్యార్థి ప్రతినిధుల ఎన్నికలను నిర్వహించారు.ఈ ఎన్నికల్లో ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల ప్రక్రియను పాఠశాల ఇన్‌చార్జి జె.రామకృష్ణ పర్యవేక్షించగా, ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగింది.ఎన్నికల్లో విజయం సాధించిన హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌తో పాటు ఇతర విద్యార్థి ప్రతినిధులను ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్, పాఠశాల ప్రిన్సిపాల్ కె. వీరబాబు అభినందించారు.విద్యార్థులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ నాయకత్వాన్ని ప్రదర్శించాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. సైదయ్య గౌడ్, జాకీర్, రమేష్ తదితరులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై ఎన్నికల ప్రక్రియను ఆసక్తిగా వీక్షించారు.



# శ్రీ చైతన్య స్టార్ కిడ్స్ పాఠశాలలో ఇన్వెస్టిచర్ కార్యక్రమం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 05**

కోదాడ పట్టణంలో స్థానిక గణేష్ నగర్ శ్రీ చైతన్య స్టార్ కిడ్స్ పాఠశాలలో బ్రాంచ్‌లో నిర్వహించిన ఇన్వెస్టిచర్ కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజీయమ్ మురళీకృష్ణ, ఆర్ఐ దండా వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని వారు మాట్లాడుతూ, విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పాఠశాలలో నిర్వహించిన ఇన్వెస్టిచర్ కార్యక్రమం ఎంతో ప్రత్యేకమైనది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థి నాయకులు, హౌస్ కెప్టెన్లు మరియు ఇతర బాధ్యతలను స్వీకరించిన విద్యార్థులు తమ నాయకత్వ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నారు.పదవి అనేది కేవలం ఒక బ్యాడ్జ్ లేదా హోదా మాత్రమే కాదు. అది ఒక గొప్ప బాధ్యత. ఒక మంచి నాయకుడు ముందు తాను క్రమశిక్షణ పాటించి, తన ప్రవర్తన ద్వారా ఇతరులకు ఆదర్శంగా నిలవాలి.ప్రియమైన విద్యార్థి నాయకులారా, మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం మీ బాధ్యత. ప్రతి విద్యార్థిని గౌరవించండి, వారి సమస్యలను అర్థం చేసుకోండి, ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకుంటూ పాఠశాల అభివృద్ధికి కృషి చేయండి.నాయకత్వం అంటే ఆదేశాలు ఇవ్వడం కాదు. సేవ చేయడం, సహకరించడం, బాధ్యతగా వ్యవహరించడం మరియు సరైన నిర్ణయాలు తీసుకోవడం.పాఠశాల విలువలను కాపాడుతూ, క్రమశిక్షణ, నిజాయితీ, సమయపాలన మరియు సేవాభావంతో ముందుకు సాగితే, మీరు మంచి నాయకులుగానే కాకుండా, మంచి పౌరులుగా కూడా ఎదుగుతారు. ఈబాధ్యతలను స్వీకరించిన ప్రతి విద్యార్థికి నా హృదయపూర్వక అభినందనలు. మీనాయకత్వం ద్వారా పాఠశాలకు మంచి



పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీరారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఝాన్సీ, డీన్ గౌతమ్, ప్రైమరీ ఇన్‌చార్జ్ సుధారాణి, జోనల్ పిఈటి సైదేశ్వరరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు రైజింగ్ సన్ విద్యార్థి

**నీలగిరివార్త:**

పెద్దపెల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 2న ఎన్టిపిసి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పెద్దపల్లి పట్టణంలోని రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి గౌస్ పాషా అండర్ 6 విభాగంలో 60 మీటర్లు, 150 మీటర్ల స్టాండింగ్ జంప్ పోటీలలో పాల్గొని బంగారు, కాంస్య పథకాలు సాదించి ఛాంపి యన్ గా నిలిచాడు. ఈ మేరకు ఈనెల 7న హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక కాగా వ్యాయామ ఉపాధ్యాయు లు తగురం తిరుపతి, విద్యార్థి గౌస్ ను పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యా యులు హకీమ్ ఖాన్ బుధవారం ప్రత్యేకంగా అభినందించారు. ఇలాగే భవిష్యత్ లో జాతీయ స్థాయిలో రాణించాలని వారు ఆకాంక్షించారు.




# మునగాల మండల పరిధిలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనే లక్ష్యం. నార్కోటిక్ డాగ్ 'రోలెక్స్'తో ముమ్మర తనిఖీలు.

**- హైవే దాబాలు, హోటళ్లు, పాఠశాలల ప్రాంగణాల్లో తనిఖీ**

**- యువత భవిష్యత్తును నాశనం చేసే డ్రగ్స్‌పై ఉక్కుపాదం: ఎస్సై మల్లు సంజీవరెడ్డి**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 05**

మునగాల:మండలపరిధిలో డ్రగ్స్, గంజాయి మహమ్మారిని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా మునగాల పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. మునగాల పోలీస్ నేతృత్వంలో జిల్లా డాగ్ స్క్వాడ్ పోలీస్ సిబ్బంది నార్కోటిక్ డాగ్ 'రోలెక్స్' సహాయంతో మండలంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా సోదాలు చేపట్టారు.ఈ తనిఖీల్లో భాగంగా జాతీయ రహదారి వెంట ఉన్న దాబాలు, హోటళ్లు, కిరాణా షాపులు, మెడికల్ షాపులతో పాటు పలు పాఠశాలల ప్రాంగణాలను డాగ్ స్క్వాడ్‌తో తనిఖీ చేశారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు ఎక్కడైనా జరుగుతున్నాయా అనే కోణంలో నిశితంగా పరిశీలించారు.ఈసందర్భంగా మునగాల ఎస్సై మల్లు సంజీవరెడ్డి మాట్లాడుతూ,యువత, విద్యార్థుల భవిష్యత్తును పాడుచేస్తున్న గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల విక్రయదారులపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. మండల పరిధిలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగినా, అనుమానాస్పద




వ్యక్తులు సంచరించినా తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ తనిఖీల్లో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది మరియు మునగాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ నీనో వల్ల ప్రతి రైతు పంటకుంట లను నిర్మించుకోవాలి.

**కలెక్టర్ రాహుల్ శర్మ.**

**నీలగిరివార్త::**

ఎల్ నినో ప్రభావం కారణంగా ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనడానికి ప్రతి రైతు తమ పొలాల్లో ఫామ్ పాండ్స్ (పంట కుంటలు) నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం గూడెపల్లి గ్రామంలోబుధవారం పర్యటించిన కలెక్టర్, రైతు లింగంపల్లి సంతోష్ రావు తన వ్యవసాయ క్షేత్రంలో నిర్మించిన ఫామ్ పాండ్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జల సంరక్షణ అత్యంత కీలకమని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి, నీటి కొరతను అధిగమించవచ్చని తెలిపారు. సంతోష్ రావు చేసిన ఈ ప్రయత్నం ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. వర్షాభావ సమయంలో ఫామ్ పాండ్స్‌లో నిల్వ ఉన్న నీరు పంటలను రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ఫామ్ పాండ్స్ ద్వారా చేపల పెంపకం చేపట్టడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు. రైతులు విబిజి రాంజీ పథకం మరియు ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని నీటి సంరక్షణ చర్యు ప్రారంభమై, 131 నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. విబిజి రాంజీ పథకం కింద 372 ఫామ్ పాండ్స్ మంజూరు కాగా, వాటిలో 78 గ్రౌండింగ్ దశలో ఉన్నట్లు వెల్లడించారు. ఫామ్ పాండ్స్ నిర్మాణంలో మన జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, రైతులు విబిజి రాంజీ మరియు ప్రధాన మంత్రి కృషి సంచాయి పథకాల క్రింద సమీకృత ఫామ్ పాండ్స్ అభివృద్ధి చేసుకునేలా ప్రోత్సహించే చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నీటి సంరక్షణ, వినియోగ సామర్థ్యం పెంపు మరియు వ్యవసాయ ఉత్పాదకత మెరుగుపడేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ బాలకృష్ణ, ఎంపిడిఓ వేంకటేశ్వర్లు, నయాబ్ తహసీల్దార్ రజాక్, డిఆర్డీఏ ఎపిడి సంతోష్ రెడ్డి, సర్పంచ్ రాజేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి జాతీయ వారోత్సవాల పోస్టర్ ఘనంగా ఆవిష్కరణ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 05**

మునగాల:జై గౌడ జాతీయ ఉద్యమసంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి జాతీయ వారోత్సవాల సందర్భంగా ఆగస్టు 10న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగే మహోత్సవాలకుసంబంధించిన పోస్టర్‌ను సూర్యాపేట జిల్లా మునగాల మండలం ఆకుపాముల గ్రామంవద్ద ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షులు కేశగాని నాగేశ్వరరావు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, గౌడ జాతి ఆత్మగౌరవ ప్రతీక, ప్రజాపాలకుడు, వీరయోధుడు అయిన శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి ఉత్సవాలను రాష్ట్ర స్థాయిలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆగస్టు 10న రవీంద్రభారతిలో జరిగే జయంతి వేడుకలకు సూర్యాపేట జిల్లాలో అన్ని గౌడ సంఘాల నాయకులు, మేధావులు, విద్యావేత్తలు, యువత,




మహిళలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీసర్పంచ్ కేసగాని వెంకటేశ్వర్లుగౌడ్,ఉపసర్పంచ్ కేశగాని నాగేశ్వరరావుగౌడ్, రమేష్ గౌడ్ కేసగాని వీరబాబు గౌడ్. పొలంపల్లి సతీష్ గౌడ్ పొలంపల్లి క్రాంతి కుమార్ గౌడ్ సురగని నరేష్ గౌడ్. సురగాని సాయి గౌడ్. పొలంపల్లి సతీష్ గౌడ్. పొలంపల్లి మూర్తి గౌడ్.బాలేబోయిన లక్ష్మయ్యగౌడ్,సరిత గౌడ్, కేసగాని నాగేశ్వరరావు గౌడ్,కేసగాని కార్తిక్ గౌడ్, పొలంపల్లి సాయి చరణ్ గౌడ్, పొలంపల్లి బ్రహ్మం గౌడ్,కేసగాని రమేష్ గౌడ్, పొలంపల్లి సతీష్ గౌడ్, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# అవయవ దానంపై అవగాహన, ప్రతిజ్ఞ





**నీలగిరి వార్త:**
జాతీయ అవయవ దాన దినోత్సవం పురస్కరించుకొని ఆగస్టు మూడో తారీఖున ప్రభుత్వ వైద్య కళాశాల జయ శంకర్ భూపాల్ పల్లిలో అనేక పోటీలు నిర్వహించారు. ఆగస్టు 5 తారీఖున అవయవ , శరీర మరియు నేత్రదాన అవగాహన కార్యక్రమం జరిగింది. అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ జె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, అవయవ దానం చేసే పరిస్థితిలో ఉండాలి కానీ అవయవ దానం అందుకునే లిస్టులో మన పేరు ఉండేలా చేసుకోవద్దని , మన దేహాన్ని అందులో అవయవాల్ని సరైన నడవడికతో,సరైన ఆహారంతో మనమే కాపాడుకోవాలని అంతేకాకుండా సమ యం దొరికినప్పుడు వైద్య విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొంటూ సామాన్య ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. నేత్ర వైద్య విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రాజా భరత్ కుమార్ నేత్రదానం విశేషతను అందులో ఉన్న అపోహలను దూరం చేసేలా సందేశం ఇచ్చారు. తెలంగాణ కంటి చర్మ నేత్ర దేహ దాతల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్ లింగం మాట్లాడుతూ అవయవ దానం మరియు దేహదానం గురించి అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో చైతన్యం తెప్పించారు. చివరగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేష్ కార్యక్రమాన్ని అధ్యక్షత వహించి అవయవ దాన ప్రతిజ్ఞను అందరితో చేయించారు. అందరిని అవయవదానం ఉద్యమంలో పాల్గొనాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆనాటమీ విభాగం నుండి డాక్టర్ అజయ్ ప్రకాష్, తెలంగాణ కంటి చర్మ నేత్ర దేహ దాతల సంఘం నుండి మల్లారెడ్డి గారు, భూపాలపల్లి జిల్లా సభ్యులు చంద్రమౌళి, రాజు మరియు ప్రెసిడెంట్ భూమయ్య గారు పాల్గొన్నారు.

## అండమాన్-నికోబార్ ఐస్లాండ్ టీడీపీ పార్టీ అధ్యక్షుడు మాణిక్యరావుకు ఘన స్వాగతం..

**జూబ్లీహిల్స్ నూతన సీఐ ముత్తు యాదవ్‌కు మర్యాదపూర్వక సన్మానం..**

**జూబ్లీ హిల్స్ నీలగిరి వార్త:**
అండమాన్--నికోబార్ ఐస్లాండ్ కేంద్రపాలిత ప్రాంతం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాణిక్యరావు హైదరాబాద్‌కు విచ్చేసిన సందర్భంగా ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జూబ్లీహిల్స్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరిస్తూ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇటీవల జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా బాధ్యతలు స్వీకరించిన ముత్తు యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ప్రజలకు న్యాయబద్ధమైన, పారదర్శకమైన మరియు ప్రజా సేవకు అంకితమైన పోలీసింగ్ అందించాలని ఆకాంక్షిస్తూ, వారి పదవీకాలం విజయవంతంగా సాగాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సేవ, సామాజిక ఐక్యత మరియు పరస్పర సహకారంతో సమాజ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో భారత్ కిసాన్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డీకే చంద్రశేఖర్ యాదవ్, గురుస్వామి, లక్ష్మణ్, రమణ, వంశీ, తదితర ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## నడిగడ్డ తాండ సమస్యల పరిష్కారానికి ఉప కమిషనర్ కి వినతి పత్రం.

**మియాపూర్ నీలగిరి వార్త ..**
నడిగడ్డ తాండ గిరిజన సంక్షేమ సంఘం కమిటీబి ఆధ్వర్యంలో మాదాపూర్ సర్కిల్ – 50, ఉప కమిషనర్ బాల క్రిష్ణ ని కలిసి నడిగడ్డ తాండలో నెలకొన్న సమస్యల పరిష్కారం గురించి వినతి పత్రం అందజేయడం జరిగింది.ప్రస్తుతం మా తాండలో క్రింది సమస్యలు తీవ్రంగా ఉన్నాయి: వీధి దీపాలు ఉన్న విద్యుత్ దీపాలు సరిగా వెలగడం లేదు. అందువల్ల రాత్రి సమయంలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున నూతన విద్యుత్ దీపాలు మరియు నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయవలసి ఉన్నది. పారిశుధ్యం: తాండలోని ప్రధాన రోడ్లు మరియు పరిసర ప్రాంతాలు అంతా అశుభ్రంగా ఉన్నాయి. ప్రతిరోజు శు భ్రపరిచే శానిటేషన్ సిబ్బందికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదు. డ్రైనేజీ.. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల వర్షపు నీరు రోడ్లపై నిలుస్తుంది. దీనివల్ల మహిళలు, వృద్ధులు చాలా ఇబ్బంది పడుతున్నారు.. సి.సి. రోడ్లు: తాండలోని ప్రధాన వీధుల్లో నూతన సి.సి. రోడ్లు ఏర్పాటు చేయవలసి ఉన్నది.మా వినతిని పరిగణలోకి తీసుకున్న ఉప కమిషనర్ సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో సభవత్ హన్మ నాయక్ అధ్యక్షులు, ఇస్లావత్ దశరథ్ నాయక్ ప్రధాన కార్యదర్శి, గోవిందు సుధాకర్, దేవనూర్ నర్సింహాలి తదితరులు పాల్గొన్నారు.



## తైక్వాండో పోటీల్లో కళ్యాం అంజి రెడ్డి విద్యాలయ విద్యార్థుల ప్రతిభ ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త:**
డిస్ట్రిక్ట్ టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ వికారాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 2న వికారాబాద్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి టైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో మదీనాగూడ లోని కళ్యాం అంజిరెడ్డి విద్యాలయానికి చెందిన సబ్ జూనియర్ మరియు జూనియర్ విభాగాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ప్రతిభ చాటిన క్రీడాకారులు కరీంనగర్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి టైక్వాండో ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు. 14 బంగారు పతకాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను, కోచ్‌లను, తల్లిదండ్రులను డిస్ట్రిక్ట్ టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ వికారాబాద్ అభినందించింది. పాఠశాల ప్రిన్సిపల్ డా. విజయలక్ష్మి విద్యార్థులను అభినందిస్తూ రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విజయాలు సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సహకారం అందించిన టీమ్ మేనేజర్లు పి ఇ టి లు శేఖర్, శ్రీకాంత్ లను ప్రత్యేకంగా అభినందించారు.




## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా...వొడితల ప్రణవ్..

**- ప్రతి గడపకు సంక్షేమం,ప్రజల వద్దకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం.**

**- ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన చెక్కుల పంపిణీ..**

**- పట్టణాల్లో గడప,గడపకు ఘన స్వాగతం పలికిన లబ్ధిదారులు..**

అర్హులైన ప్రతి లబ్ధిదారునికి కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేస్తామని,సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా పరిస్థితి బాగోలేక ఆసుపత్రులపాలైన పేద ప్రజలకు ఆర్థిక సహాయం నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియో.ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు భావోద్వేగానికి గురికాగా వారిని ఓదార్చి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,వైస్ చైర్మన్ అంజలి,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,జిల్లా అధికార ప్రతినిధులు,పట్టణ అధ్యక్షుడు,వార్డ్ అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు,బ్లాక్ కాంగ్రెస్,యువజన,సేవాదళ్,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నగర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ముందుకు..

**జీజీహెచ్ లో మౌలిక వసతులపై మంత్రికి వినతి...**

**ఆర్ వోబీ..ఆర్ యూబీ..నిర్మాణం, బస్ స్టాండ్ ఆధునికీకరణ కోసం మంత్రులను కలిశా...**

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ...**

ఇందూరు: నగర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా తన ప్రతి అడుగు ఉంటుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనా రాయణ తెలిపారు. జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ..ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏళ్ళు గడిచినా.. నియోజకవర్గ అభివృద్ధి కోసం నయాపైసా ఇవ్వడం లేదన్నారు. నగర మేయర్, కార్పొరేషన్ కమిషనర్ ర్ నగరంపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఓటమి చెందిన వారికి నిధులు ఇస్తున్నారు తప్ప, ప్రస్తుత ప్రజా ప్రతినిధులకు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. గతంలో అనేక సార్లు ఆయా శాఖల మంత్రులను కలవడం జరిగిందని గుర్తు చేశారు. నగర అభివృద్ధి కోసం మళ్లీ నలుగురు మంత్రాన్ని కలవడం జరిగిందన్నారు. ప్రధానంగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ను కలిసి పలు అంశాలపై వినతి అందజేశా నన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతోందని, దీనికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా రూ.100 కోట్లతో నాందేవాడ, దేవి రోడ్డు, రైల్వే స్టేషన్ అదనపు వంతెన నిర్మించాలని ప్రతిపాదించినట్లు చెప్పా రు. అలాగే రూ.70 కోట్లతో ఎల్లమ్మ గుట్ట రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరానన్నారు. అలాగే వర్ని, నిజామాబాద్, డిచ్పల్లి, ఇందల్వాయి, భీమ్గల్ కమ్మర్పల్లి వరకు నగరం మీదుగా 107 కిలోమీటర్ల కొత్త జాతీయ రహదారి ప్రతిపాదనలు కూడా అందించినట్లు పేర్కొన్నారు. నగరంలోని రేడియో స్టేషన్ నుంచి ముదక్పల్లి వరకు రోడ్లు భవనాల రహదారి అభివృద్ధి కూడా అవసరమని వివరించిన ట్లు పేర్కొన్నారు. ఇందూరులోని టీ హబ్ ద్వారా యువతకు ప్రముఖ ఎంఎన్ సీ కంపెనీలు తీసుకురావాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కలిసినట్లు చెప్పారు. ఇందూరు యువతలో ప్రతిభకు కొదవలేదని, ఉద్యోగ అవకాశాల కోసం హైదరాబాద్, బెంగళూరు, పూణే వంటి నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. యువతను నగరాలకు పంపడం కాదని, ఉద్యోగాలను నిజామాబాద్కే తీసుకురావాలని అన్నారు. జిల్లా జనరల్ ఆస్పత్రి సమస్యలను సమగ్రంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారిని కలిసి వివరించిన ట్లు తెలిపారు. ఎమ్మారై యంత్రం ఇప్పటికీ లేకపోవడం, మార్చురీ ఫ్రీజర్ల కొరత, లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్ లేకపోవడం ప్రధాన సమస్యలన్నారు. అలాగే సివిల్ సర్జన్, ఆర్ ఎంఓ లు, క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ల ఖాళీలు భర్తీ చేయాలని కోరారు. పేదల ప్రాణాల ను కాపాడే ఆసుపత్రిలో సౌకర్యాల కొరత ఉండకూడదని, ప్రజల ఆరోగ్యం పై రాజీపడే పరిస్థితి ఎప్పుడు ఉండకూడదు అన్నారు. తెలంగాణలోని ప్రధాన నగరాల్లో ఒకటైన నిజామాబాదు బస్టాండులో పెరిగిన రద్దీకి తగిన సౌకర్యాలు లేకపోవడం శోషనీయమని అన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి అందజేసినట్లు చెప్పారు. గతంలో స్థలానికి సంబంధించి వినతి పత్రం కూడా అందజేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న బస్టాండ్కు విశాలమైన వేచి ఉండే హాలు, సిట్టింగ్ కెపాసిటీ పెంపు, డిజిటల్ బస్సు ఇన్ఫర్మేషన్ బోర్డులు, ఎల్ఈడి స్క్రీన్లు, సీసీ కెమెరాలు, పార్కింగ్ సదుపాయం పరిశు భ్రత వంటి అంశాలపై వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతో నిజామాబాద్ అభివృద్ధిని వేగవంతం చేయాలన్నదే తన ప్రయత్నమని అర్బన్ ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇందుకోసం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ గారితో కలిసి రైల్వే శాఖకు సంబంధించిన అనేక ప్రతిపాదనలు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు అందజేసినట్లు చెప్పారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, పోతన్కర్ లక్ష్మీ నారాయణ, ఫ్లోర్ లీడర్ ప్రమోద్, కార్పొరేటర్లు బెల్లాల్ శశాంక్, జ్యోతి మురళి, శ్యామల సత్యపాల్, బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్, బంటు ప్రీతి ప్రవీణ్, ప్రసూన శ్రీనివాస్, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, పసునూరి రాము, బట్టు రాఘవేందర్, ఎస్సీ మోర్చ నాయకులు జస్పాల్ సింగ్, బాబీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.




# అభిమానుల సందడి మధ్య ఘనంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు






**నీలగిరి వార్త:**
అభిమానుల సందడి మధ్య ఘనంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. తాండూరు పట్టణంలోని వైట్ ప్యాలెస్‌లో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా రూపొందించిన పాటను ఆవిష్కరించారు.పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఎమ్మెల్యే కుమారులు శివకుమార్ రెడ్డి , అవినాష్ రెడ్డి , తన సోదరుని కుమారుడు ప్రణయ్ రెడ్డి కేక్ కట్ చేసి ఎమ్మెల్యే బీఎంఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ ఛైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నాగరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ పర్యటన పాల్గొన్న దొమ్మేరు వైసిపి నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు: గోపాలపురం మండలం దేవరపల్లిలో పొగాకు రైతుల సమస్యలు, గిట్టుబాటు ధర మరియు కొనుగోలు ఇబ్బందులు పై నిర్వహించిన రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొనేందుకు వైయస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్ర వైయస్ఆర్సిపి యూత్ సెక్రటరీ కొమ్మన మణిబాబు ఆధ్వర్యంలో కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామం నుండి సుమారు 200 మంది వైసిపి నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు భారీ ర్యాలీగా బయలుదేరి దేవరపల్లికి తరలివెళ్లారు.





## ద్వాక్రా మహిళలకు అరటి బొంద ఉత్పత్తులపై ప్రత్యేక శిక్షణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రజలు**

కొవ్వూరు: కొవ్వూరు గ్రామీణ ప్రాంతాల్లో వృథాగా పడేసే అరటి వ్యర్థాలను ఆదాయ వనరుగా మలచుకుని మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. నగేష్ అన్నారు. కొవ్వూరు మండలం వేములూరు రోడ్డులోని హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్‌లో బుధవారం డ్వాక్రా మహిళల కోసం అరటి బొంద ద్వారా విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అరటి సాగు పూర్తయిన తర్వాత పారేసే బొంద నుండి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వివిధ రకాల వస్తువులను తయారుచేసి మంచి ఆదాయం పొందవచ్చని పిడి నగేష్ తెలిపారు. ఈ రకమైన శిక్షణ కార్యక్రమాలు మహిళల ఆర్థిక సాధికారతకు, గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి అవకాశాల విస్తరణకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో భాగంగా నందమూరు గ్రామానికి చెందిన 25 మంది స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు నిపుణులు ప్రాయోగిక శిక్షణ అందించారు. యంత్రాల సహాయంతో అరటి బొంద నుంచి ఫైబర్‌ను వెలికితీసే విధానం, ఫైబర్‌ను శుద్ధి చేసే ప్రక్రియ, తాళ్లు, చాపలు, వివిధ గృహ అలంకరణ వస్తువుల తయారీ పద్ధతులు, నాణ్యతా ప్రమాణాలు, మార్కెటింగ్ అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. స్వయంగా మహిళల చేతనే ఈ ప్రక్రియలను ప్రదర్శింపజేస్తూ శిక్షణనిచ్చారు. శిక్షణ అనంతరం తయారీకి ఉపయోగించేమిషన్ కి సబ్సిడీ ఇస్తామని తయారుచేసిన వస్తువులకు అమ్మకానికి మార్గం కూడా చూపుదామని అధికారులు తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి ఎన్. మల్లిఖార్జునరావు, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ. దుర్గేష్, హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ ఏడిఆర్ డి. వెంకటస్వామి, సీనియర్ సైంటిస్ట్ కె. రవీంద్రకుమార్,






రిటైర్డ్ చీఫ్ సైంటిస్ట్ సుధాకర్, కొవ్వూరు మండల ఏపీఎం కెవి నిర్మల, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్వాక్రా మహిళలకు అరటి బొంద ఉత్పత్తులపై ప్రత్యేక శిక్షణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రజలు**

కొవ్వూరు: కొవ్వూరు గ్రామీణ ప్రాంతాల్లో వృథాగా పడేసే అరటి వ్యర్థాలను ఆదాయ వనరుగా మలచుకుని మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. నగేష్ అన్నారు. కొవ్వూరు మండలం వేములూరు రోడ్డులోని హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్‌లో బుధవారం డ్వాక్రా మహిళల కోసం అరటి బొంద ద్వారా విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అరటి సాగు పూర్తయిన తర్వాత పారేసే బొంద నుండి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వివిధ రకాల వస్తువులను తయారుచేసి మంచి ఆదాయం పొందవచ్చని పిడి నగేష్ తెలిపారు. ఈ రకమైన శిక్షణ కార్యక్రమాలు మహిళల ఆర్థిక సాధికారతకు, గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి అవకాశాల విస్తరణకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో భాగంగా నందమూరు గ్రామానికి చెందిన 25 మంది స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు నిపుణులు ప్రాయోగిక శిక్షణ అందించారు. యంత్రాల సహాయంతో అరటి బొంద నుంచి ఫైబర్‌ను వెలికితీసే విధానం, ఫైబర్‌ను శుద్ధి చేసే ప్రక్రియ, తాళ్లు, చాపలు, వివిధ గృహ అలంకరణ వస్తువుల తయారీ పద్ధతులు, నాణ్యతా ప్రమాణాలు, మార్కెటింగ్ అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. స్వయంగా మహిళల చేతనే ఈ ప్రక్రియలను ప్రదర్శింపజేస్తూ



శిక్షణనిచ్చారు. శిక్షణ అనంతరం తయారీకి ఉపయోగించేమిషన్ కి సబ్సిడీ ఇస్తామని తయారుచేసిన వస్తువులకు అమ్మకానికి మార్గం కూడా చూపుదామని అధికారులు తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి ఎన్. మల్లిఖార్జునరావు, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ. దుర్గేష్, హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ ఏడిఆర్ డి. వెంకటస్వామి, సీనియర్ సైంటిస్ట్ కె. రవీంద్రకుమార్, రిటైర్డ్ చీఫ్ సైంటిస్ట్ సుధాకర్, కొవ్వూరు మండల ఏపీఎం కెవి నిర్మల, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్ర స్వామి ఉండి లెక్కింపు.

**మంత్రాలయం, ఆగస్టు 5 నీలగిరి వార్త**

మంత్రాలయం:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ఉండి లెక్కింపును బుధవారం రోజున శ్రీ మఠం మేనేజర్లు ఎస్ కే శ్రీనివాసరావు, జోషి ఆధ్వర్యంలో నిర్వహించారు.జులై, ఆగస్టు నెలల 21 రోజులు గాను కరెన్సీ 3,65,16,531 రూ.కాయిన్స్,10,75,000.రూ మొత్తం అమౌంట్ 3,75,91,531.రూబంగారు,49 గ్రాములు,వెండి,865 గ్రాములు వచ్చినట్లు శ్రీ మఠం మేనేజర్ ఎస్ కే శ్రీనివాసరావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ మఠం సిబ్బంది, పోలీస్ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి సమక్షంలో గబ్బురూ చిన్న బీమా చేరిక

**మంత్రాలయం,ఆగస్టు 5 నీలగిరి వార్త**

మంత్రాలయం కు చెందిన గబ్బురూ చిన్న బీమా మరియు ఆయన వర్గానికి చెందిన 150 మంది, కార్యకర్తలు బుధవారం రోజున మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి కార్యాలయంలో మాధవరం మాజీ సర్పంచ్ ఎన్.రఘునాథ్ రెడ్డి, యువ నాయకులు ఎన్.రాకేష్ రెడ్డి వారి సమక్షంలో ఐక్యంగా కలిశారు.అనంతరం రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ టీడీపీ పార్టీ బలోపేతమే ధ్యేయంగా,వ్యక్తిగత భేదాలను పక్కన పెట్టి ఒకే జెండా కింద కలిసి పనిచేయాలని అలాగే రానున్న రోజుల్లో మంత్రాలయం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలనీ తెలిపారు.రాఘవేంద్ర రెడ్డి గారి నాయకత్వంపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తూ,పార్టీ అభివృద్ధి కోసం భుజం భుజం కలిపి ముందుకు కోన సాగుతామని చిన్న బీమ తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అశోక్ రెడ్డి,డీసీ తిమ్మప్ప,రఘు,శివ, డేవిడ్,మేకల నరసింహులు మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## కొడవటంచ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్.





**జయశంకర్ భూపాలపల్లి.**

**ప్రజాక్రాంతి, ఆగస్టు 05:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకు న్న కలెక్టర్‌కు దేవస్థానం అధికారులు, పూజారులు ఆలయ సాం ప్రదాయం ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదా లను కలెక్టర్‌కు అందజేసి వేదాశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణం లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మిస్తున్న ప్రధాన ఆర్చ్ పనులను పరిశీలించారు. అతిథి గృహాన్ని పరిశీలించారు. ప్రతి రోజు ఎంత మంది భక్తులు వస్తున్నారు, వసతి సౌకర్యాలు కల్పన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం సజావుగా సాగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భక్తుల వసతులు, మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వహించవద్దని సూచిం చారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్, ఎంపిడిఓ వేంకటేశ్వర్లు, నాయబ్ తహసీల్దార్ రజాక్ పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కళాకారులతో ఘనంగా బోనాల వేడుకల్లో పాల్గొన్న మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ ఆగస్టు 5(ప్రజా క్రాంతి)**

కరీంనగర్ నగరంలోని కళాకారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా బోనం ఎత్తుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మేయర్, నగర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలక నిర్వాహకులు, కళాకారులు, పోలీసులు, మున్సిపల్ సిబ్బందిని అభినందించిన మేయర్, కార్యక్రమంలో మహిళలు, భక్తులు, ప్రజాప్రతినిధులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సమిష్టి కృషితో సామాజిక తెలంగాణ

### - ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో భారీగా చేరికలు

**పెద్దపల్లిప్రతినిధి,ప్రజాక్రాంతి**

సమిష్టి కృషితోనే సామాజిక తెలంగాణ సాధ్యమవుతుం దని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా కన్వీనర్ కొలిపాక శ్రీనివాస్ ముదిరా జ్ అన్నారు. పట్టణంలోని 25 వ వార్డు నుండి కుక్క చరణ్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో కొలిపాక శ్రీనివాస్ నాయకత్వంలో బుధవారం భారీగా యువత పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పలువురికి పార్టీ కండున్వీనర్ కుక్క శ్రావణ్ కుమార్, కుక్క కనకరాజు, మెహరాజ్, 25వ వార్డు సభ్యులు మాచ ర్ల సాగర్, కుక్క అజయ్, కుక్క ఆదర్శ్, కుక్క శ్రావణ్,పేర్క నరేష్, చిలుక శశికు మార్, ఈర్ల గోపిచంద్ కుక్క రాజు, కుక్క దేవయ్య,కుక్క లక్ష్మయ్య, కుక్క రామస్వామి, ఈర్ల సాయి ప్రసన్న, రామగళ్ల ధనశ్రీ కుక్క జీవన, ఈర్ల నికిత, కుక్క సౌమ్య, చిలుక మల్లిక ఇరుగురాల సుమలత,బొంకూరి నిర్మల, కుక్క విజయ,తుంగపిండి సుకన్య తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో మెప్మా సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలి.

**జిడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ సంక్షేమ, జీవనోపాధి కార్యక్రమాలను వేగవంతంగా, సమర్థవంతంగా అమలు చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న అధికారులను ఆదేశించారు.బుధవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో మెప్మా కార్యకలాపాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త మహిళా సంఘాల ఏర్పాటు, బ్యాంకు రుణాల విస్తరణ, ఇందిరా మహిళా శక్తి యూనిట్ల స్థాపన, మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్న క్యాంటీన్లు, వైకుంఠధామాల నిర్వహణ, వీధి వ్యాపారులకు రుణాల మంజూరు, వెండింగ్ జోన్ల ఏర్పాటు తదితర అంశాల పురోగతిని సమీక్షించి పలు సూచనలు చేశారు.

టౌన్ వెండింగ్ కమిటీ సమావేశాన్ని త్వరలో నిర్వహించి వీధి వ్యాపారుల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు.జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేయనున్న ఇందిరా మహిళా శక్తి కేంద్రాన్ని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే పోతననగర్‌లో నిర్మించిన ఆధునిక యాంత్రీకృత ధోబీఘాట్‌ను మహిళా సంఘాలు లేదా రజక సంఘాల ద్వారా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.నాలుగు నియోజకవర్గాలకు ఒక్కొక్కటి చొప్పున ఏర్పాటు చేయనున్న టైలరింగ్ హబ్‌లకు టెండర్ ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో, వాటిని వీలైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జీడబ్ల్యూఎంసీ పరిధిలోని అన్ని కమ్యూనిటీ హాళ్ల నిర్వహణకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే సమర్పించాలని అధికారులకు సూచించారు.నగరంలో నిర్వహిస్తున్న రెండు పట్టణ నిరాశ్రయుల ఆశ్రయ



కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, హనుమకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేస్తున్న పట్టణ నిరాశ్రయుల కేంద్రాన్ని త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భీమారంలో నిర్వహిస్తున్న బెగ్గర్ల పునరావాస కేంద్రం (స్మైల్ సెంటర్) పనితీరును మరింత మెరుగుపర్చాలని సూచించిన కమిషనర్, తాను ఆకస్మికంగా కేంద్రాన్ని సందర్శించి పరిశీలిస్తానన్నారు. రోడ్లపై భిక్షాటన చేస్తున్న వారిని గుర్తించి స్మైల్ సెంటర్‌కు తరలించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రాజేశ్వరరావు, ఉప కమిషనర్ సమ్మయ్య, డీఎంసీలు రజిత రాణి, రేణుక, పిఎంసీలు రమేష్, వెంకట్, సీఓలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# యం.జి.యం. హాస్పిటల్‌లో చీఫ్ ఫార్మసీ ఆఫీసర్స్‌గా.

# కె. ఉమాదేవి, కె. సత్యం బాధ్యతల స్వీకరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సీనియర్ ఫార్మసీ ఆఫీసర్లుగా విధులు నిర్వహిస్తున్న కె. ఉమాదేవి, కె. సత్యం పదోన్నతి పొంది చీఫ్ ఫార్మసీ ఆఫీసర్స్‌గా యం జి యం హాస్పిటల్, వరంగల్ లో బుధవారం న నూతన బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ (౧ఫ్రూరా) సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో వారికి ఘన స్వాగతం పలికి, హృదయపూర్వక అభినందనలు తెలిపారు.౧ఫ్రూరా రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు ఆధ్వర్యంలో యం.జి.యం. హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. కె. రామ్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, నూతన చీఫ్ ఫార్మసీ ఆఫీసర్స్ జాయినింగ్ రిపోర్టులను సమర్పించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ కి పుష్పగుచ్ఛం అందజేసి, స్వీట్స్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కె. ఉమాదేవి, కె. సత్యం ను నాయకులు పుష్పగుచ్ఛాలతో అభినందించి, స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ౧ఫ్రూరా రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ, "పదోన్నతి అనేది కేవలం హోదా పెరగడం మాత్రమే కాదు... అది మరింత బాధ్యతను స్వీకరించి ప్రజలకు, రోగులకు మెరుగైన సేవలు అందించే అవకాశం. ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో, నిబద్ధతతో సేవలందించిన ఉమాదేవి, సత్యం గార్లకు లభించిన ఈ పదోన్నతి వారి సేవలకు లభించిన గుర్తింపు" అని అన్నారు.ఫార్మసీ సేవలు వైద్య వ్యవస్థలో కీలకమైనవని, ఔషధాల సురక్షిత నిల్వ, సరఫరా, వినియోగం రోగులకు నాణ్యమైన ఔషధ సేవలు అందించడంలో ఫార్మసీ అధికారుల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. చీఫ్ ఫార్మసీ ఆఫీసర్స్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన వారు తమ అనుభవాన్ని ఉపయోగించి ఫార్మసీ సేవలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఫార్మసీ అధికారులకు



లభిస్తున్న పదోన్నతులు ఉద్యోగుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు, వృత్తిపట్ల మరింత నిబద్ధతతో పనిచేసే స్ఫూర్తిని కలిగిస్తాయని సుదర్శన్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో యం.జి.యం. హాస్పిటల్ ఆర్ యం వో డా. అశ్విన్,ఫార్మసీ ఆఫీసర్స్ మరియమ్మ, సునీత, ఎ. వెంకట రమణ, అజిత, సుజాత, రవీందర్, వెంకన్న, బుచ్చన్న, రమేష్, నిఖిత, జ్యోతి, సుచరిత, దివ్య, సాయి కృష్ణ తదితరులు పాల్గొని నూతన చీఫ్ ఫార్మసీ ఆఫీసర్స్‌కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# 16వ డివిజన్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన.



**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**బల్దియా కమిషనర్ టి.వెంకన్న.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బల్దియా పరిధి 16 వ డివిజన్ లోని కట్టమల్లన్న గుడి ప్రాంతం లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.70 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు, 15,17 డివిజన్ ల పరిధి లోని గొర్రెకుంట దూపకుంట ప్రాంతాల్లో జనరల్ ఫండ్ నిధులు రూ.72 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులకు,17 వ డివిజన్ పరిధి లోని గాడిపల్లి, వసంతపూర్




ధూపకుంట ప్రాంతాల్లో నిర్మించతలపెట్టిన సి సి రోడ్డు,డ్రైనేజీ పనులకు బుధవారం బల్దియా కమిషనర్ టి.వెంకన్న తో కలిసి శంకుస్థాపన చేసిన పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఈ కార్యక్రమం లోమాజీ నగర మేయర్ గుండు సుధారాణిబల్దియా సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వేణుకుమార్‌కు మరోసారి అండగా నిలిచిన మాజీ ఎంపీ నామ.

**వేణుకుమార్ డిశ్చార్జ్ బిల్లు మాఫీ చేయించిన మాజీ ఎంపీ నామ.**

**క్లిష్ట సమయంలో మానవత్వం చాటిన మాజీ ఎంపీ నామ.**

**ముదిగొండ, నీలగిరి వార్త, ఆగస్టు 5.**

గ్రూప్స్ నోటిఫికేషన్ల విడుదలలో జాప్యంపై ఆవేదన వ్యక్తం చేస్తూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ముదిగొండ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన జి. వేణుకుమార్ సోమవారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మరోసారి మానవత్వాన్ని చాటుతూ ఆస్పత్రి యాజమాన్యంతో నేరుగా మాట్లాడి వేణుకుమార్ డిశ్చార్జ్ బిల్లును మాఫీ చేయించారు. ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రికి చేరిన వేణుకుమార్‌కు సకాలంలో వైద్య సేవలు అందించిన డాక్టర్ కేసోజు భారత్ బాబు, ఆస్పత్రి వైద్య బృందం, నర్సింగ్ సిబ్బందిని నామ అభినందించారు. ఇప్పటికే నామ ట్రస్ట్ తరపున వేణుకుమార్‌కు రూ.50 వేల ఆర్థిక సాయం అందించిన నామ వారి కుటుంబంపై ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిపారు. వేణుకుమార్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన అనంతరం వేణుకుమార్, ఆయన కుటుంబ సభ్యులు ఫోన్ ద్వారా నామకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వేణుకుమార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న నామ, జీవితంలో ఇంకా ముందుకు



వెళ్లాలని, సాధించాల్సింది చాలా ఉందని ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. వేణుకుమార్ త్వరగా పూర్తిగా కోలుకుని సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించిన ఆయన, నిరుద్యోగ యువత ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని మరోసారి విజ్ఞప్తి చేశారు.

# ఉర్సు ప్రతాప్ నగర్ గుండు మైసమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న.

**40వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గుండు మైసమ్మ తల్లి భక్తులు కోరుకున్న కోరికలు నెరవేర్చడం వలన అనేకమంది మహిళలు బోనాలు చేసి మైసమ్మ తల్లిని దర్శించుకుంటున్నారని 40 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు ఆషాడ మాసం సందర్భంగా ఉర్సు ప్రతాప్ నగర్ లోని ప్రజలు గుండు మైసమ్మ దేవతకు బోనాలు చేసి నైవేద్యం సమర్పించి మేకలను గొర్రెలను కోళ్లను బలి ఇచ్చినారు గుండు మైసమ్మ దేవాలయ ప్రధాన పూజారి శివ సత్తి అయిత హరీష్ తన బృందంతో డోలు చప్పుళ్లతో శివసత్తుల పూనకాలతో వందలాది బోనాలు పురవీధుల గుండా ఊరేగింపుతో దేవాలయంనకు చేరుకున్నారు శివసత్తుల పూనకాలతో దేవాలయ ప్రాంగణం దద్దరిల్లిపోయినది ఇట్టి బోనాల ఊరేగింపులో దేవాలయ కమిటీ అధ్యక్షులు గుడిమెళ్ళ మోహన్ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవి కోశాధికారి గుడిమల్ల వేద ప్రకాష్ కమిటీ సభ్యులు మాటేటి సంపత్ గూడూరు మధుసూదన్ కళ్యాణపు వెంకటేశ్వర్లు కళ్యాణపు యుగంధర్ గుడిమల్ల శ్రీనివాస్ మార్గం లక్ష్మణ్ లు శివసత్తులు భక్తులు పాల్గొన్నారు.



# నూతనంగా ఎన్నికై వరంగల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కర్నే రవీందర్ ను సన్మానించిన.

**పర్వతగిరి మండల బిజెపి ఉపాధ్యక్షుడు తొర్రి లక్ష్మణ్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బుధవారం ఏనుగల్లు గ్రామంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన కర్నె రవీందర్ ని ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల బీజేపీ ఉపాధ్యక్షుడు తొర్రి లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో, బూత్ అధ్యక్షులు దేశ్రాం రామ్, వక్కల రాజు యాదవ్, కాగితాల రమేష్, రామగౌని రాజు, సుధాకర్తో పాటు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు. కర్నె రవీందర్ కి శాలువా కప్పి, స్వీట్లు అందించి, బొకేలు అందజేసి ఘనంగా సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కర్నె రవీందర్ పార్టీ అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తిస్తూ, ఓబీసీ వర్గాల సంక్షేమం, పార్టీ బలోపేతం కోసం మరింత అంకితభావంతో సేవలందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# విధుల్లో నిర్లక్ష్యం సహించం.. పనుల్లో నాణ్యత తప్పనిసరి: కలెక్టర్ దివాకర్

**ముదిగొండ, నీలగిరి వార్త, ఆగస్టు 5:**

అధికారులు విధులు, అభివృద్ధి పనుల పట్ల నిర్లక్ష్యం వహించినా, అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దివాకర్ హెచ్చరించారు. నెలరోజులైనా పనుల్లో ఆశించిన పురోగతి కనిపించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి చేపట్టిన ప్రతి పనిని నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.ముదిగొండ మండలం ఎడవల్లి లక్ష్మీపురం గ్రామంలో పర్యటించిన కలెక్టర్ గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. మల్లేపల్లి కోటమ్మ సాగుచేస్తున్న మునగ తోటను సందర్శించి సాగు విధానంపై ఆరా తీశారు. అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న ఇంకుడు గుంత, వీవో భవనం పనులను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని, ప్రతి ఇంటి వద్ద డ్రైనేజీ వ్యవస్థకు అనుసంధానంగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతులు వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు పంట కుంటలు, ఊట కుంటలు ఏర్పాటు చేసుకునేలా అధికారులు ప్రోత్సహించాలని ఆదేశించారు. నీటి సంరక్షణతో పాటు వ్యవసాయానికి దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో విజయ, సర్పంచ్ చెరుకుపల్లి స్వాతి, ఉపసర్పంచ్ మల్లేపల్లి శంకర్, ఏపీఎం సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి రవి, జీపీఓ వీరబాబు, పీఆర్ ఏఈ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సార్ యూనివర్సిటీలో.

## సైబర్ భద్రత అవగాహన కార్యక్రమం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో "సురక్ష కా తిరంగా" (ాబతీుఎంప్తు ఖు ుఱతీుఅస్తు) "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" (ీతీుబఎ ఝ టబ!! ర్‌ఏజూ) ప్రచారంలో భాగంగా ఈ ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. సమాజంలో పెరుగుతున్న డిజిటల్ మోసాలను అరికట్టడానికి మరియు ప్రజలలో ముఖ్యంగా విద్యార్థులలో చైతన్యం తీసుకురావడానికి హసన్‌పర్తి పోలీస్ సిబ్బంది ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ మహేందర్ , ఇన్స్పెక్టర్ తో పాటు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ నుండి జహూర్ పాల్గొన్నారుఇందులో భాగంగా సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930: ఏదైనా సైబర్ మోసానికి గురైన వెంటనే బాధితులు జాతీయ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. మోసం జరిగిన వెంటనే (గోల్డెన్ అవర్‌లో) స్పందిస్తే పోగొట్టుకున్న డబ్బును తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని స్పష్టం చేశారు.అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు: బాధితులు ఎక్కడి నుండైనా, ఏ సమయమైనా సులభంగా ఫిర్యాదు చేయడానికి కేంద్ర హోం శాఖకు చెందిన అధికారిక పోర్టల్ ఙఙఙ.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీఙ.అఅ ని ఉపయోగించుకోవాలని తెలిపారు.ప్రజలకు కీలక సూచనలు:గుర్తుతెలియని లింక్‌లను క్లిక్ చేయకూడదు బ్యాంకింగ్ వివరాలు, ఓటీపీలు (ూ), పిన్ నంబర్లను ఎవరికీ చెప్పకూడదు.తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆశించే మోసపూరిత యాప్‌లు పార్ట్-టైమ్ ఉద్యోగాల ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి.ఈ మీడియా సమావేశంలో హసన్‌పర్తి పోలీస్ అధికారులు, యూనివర్సిటీ ప్రతినిధులు కలిసి సైబర్ అవేర్‌నెస్ పోస్టర్లను విడుదల చేశారు.





కిల వరంగల్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో.

## 42వ డివిజన్లో బూత్ కమిటీల సమావేశం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిలా వరంగల్ మండలలో 42వ డివిజన్‌లో మండల అద్యక్షులు తాళ్లపెళ్ళి అర్జున్ గౌడ్ ఆధ్వర్యం లో బూత్ కమిటీల సమావేశం ఈ సందర్భం గ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన బూత్ స్థాయి కమిటీల ప్రాముఖ్యతను వివరించారు. పార్టీ బలోపేతానికి బూత్ కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పనిచేస్తూ పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.రాబోయే వరంగల్ మునిసిపాలిటీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి బూత్‌లో పార్టీని మరింత బలపర్చేందుకు కృషి చేయాలని, ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ముందుండాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని తెలిపారు.ఈ సమావేశంలో మండల జోనల్ కన్వీనర్ రాణా ప్రతాప్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కందిమళ్ల మహేష్ జిల్లా నాయకులు బక్కి రంజిత్ కర్నె రవీందర్ అంకాల ఇనుములా అరుణ్ జనార్ధన్ చంద్రమోహన్ రాజ్ కుమార్ కర్నె వాసుదేవ్ చాపల నాగరాజు స్వర్ణజా ఇతర డివిజన్ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



## డా. సోల్తి కిరణ్ కుమార్ గౌడ్‌కు ఘన సన్మానం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద డా. సోల్తి కిరణ్ కుమార్ గౌడ్‌కు జైగౌడ్ ఉద్యమం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.జైగౌడ్ ఉద్యమం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మార్క రవి గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ ఈసీ సభ్యులు డాక్టర్ చిర్రా రాజు గౌడ్, కాకతీయ యూనివర్సిటీ బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ బొడిగె సతీష్ , తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగిరి యాదగిరి గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, జూలూరి రంజిత్ గౌడ్, కునూరు రంజిత్ గౌడ్, అలాగే బీసీ సంఘం నాయకులు చిర్రా సుమన్, మధు, నరేష్ తదితరులు పాల్గొని డా. సోల్తి కిరణ్ కుమార్ గౌడ్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.అదేవిధంగా ఇటీవల ఐనవోలు మండల అధ్యక్షుడిగా ఎన్నికైన మోహన్ గౌడ్‌ను కూడా ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, డా. సోల్తి కిరణ్ కుమార్ గౌడ్ విద్యారంగంలో, ముఖ్యంగా శారీరక విద్యాభివృద్ధికి అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు, బీసీ సంఘం నాయకులు, విద్యావేత్తలు, అధ్యాపకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని డా. సోల్తి కిరణ్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# ముప్పై ఏళ్ల దర్గా రోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం.

అభివృద్ధి నిరోధకులను ప్రజలు తిరస్కరించాలి ఎమ్మెల్యే నాయిని.

రూ.50 లక్షలతో సీసీ రోడ్లు, రూ.30 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని.

విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహార చెక్కు అందజేత.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా 48వ డివిజన్ పరిధిలో గత మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కాజీపేట దర్గా రోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, రూ.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. అనంతరం దర్గా ఉత్సవాల సమయంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.30 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డిశంకుస్థాపనల అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాజీపేట దర్గా రోడ్ సమస్య దశాబ్దాలుగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపారు. బోడగుట్ట, కడిపికొండ, ఇందిరానగర్ తదితర ప్రాంతాలకు వెళ్లే వేలాది మంది ప్రజలు ఈ రహదారిపై ఆధారపడుతున్నారని, గతంలో ఈ సమస్యపై అనేక ధర్నాలు, ఆందోళనలు, పోలీసు పికెటింగ్‌లు జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. దర్గా పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో సమస్యకు పరిష్కారం లభించడం సంతోషకరమని అన్నారు. నెల రోజుల్లో రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని



అధికారులకు స్పష్టమైన గడువు విధించినట్లు తెలిపారు.అదేవిధంగా ఆర్‌ఈసీ రోడ్ నుంచి బయటకు వెళ్లే ప్రధాన రహదారి అభివృద్ధికి సుమారు రూ.20 కోట్ల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. ఆ ప్రతిపాదనలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని, ఎంపీ డాక్టర్ కావ్యతో పాటు సంబంధిత మంత్రులతో కూడా ఈ అంశంపై చర్చించినట్లు వెల్లడించారు.నియోజకవర్గంలో ప్రతి గల్లీలో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల కల్పనతో ప్రజా సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అయితే అభివృద్ధిని చూసి ఓర్వలేని కొందరు ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తాము తీసుకొచ్చిన అభివృద్ధి పనులపై కూడా నిరాధార ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు.

# తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం వచ్చే పంటలు వేయాలి.

కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి.

ప్రజాక్రాంతి, , ఆగస్టు 05:

తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం సాధించే దిశగా రైతులు సాంప్రదాయ పంటల సాగుకు స్వస్థి పలికి ప్రత్యామ్నయ మరియు అంతర పంటల సాగును చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రామన్నగూడెం తండా శివారులో బుధవారం రైతు శ్రీరాముల రఘుపతి తన రెండు ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో చేపట్టిన అంతర పంటల సాగును కలెక్టర్ పరిశీలించారు. ఒకే పొలంలో దానిమ్మ, జామ, కొబ్బరి, అరటి, మొక్కజొన్న తదితర పంటలను సమర్థవంతంగా సాగు చేస్తూ రైతు రఘుపతి వ్యవసాయంలో ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. తక్కువ నీటితో బహుళ పంటల సాగు రైతులకు స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని తెలిపారు. రఘుపతి చేసిన ప్రయోగం జిల్లాలోని ఇతర రైతులకు మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రత్యామ్నయ పంటల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, సాంకేతిక సహాయాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. రైతులు వ్యవసాయంలో కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చి, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకుంటే, ఆర్థికంగా మరింత బలపడతారని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన వన



అధికారి తిరుపతి, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, నాయబ్ తహసీల్దార్ రజాక్ తదితరులు పాల్గొన్నారు

# గురజాల లక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి నిత్యావసర వస్తువుల పంపిణీ

నీలగిరి వార్త

మణుగూరు మండలం బాపనగుంట గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ మిడిదొడ్డి రాజారాం గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న నూతనంగా ప్రారంభమైన గురజాల లక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధులు మానవతా దృక్పథంతో స్పందించి, వారి కుటుంబానికి నిత్యావసర వస్తువులను అందజేసి అండగా నిలిచారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, అవసరంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు నిరంతరం అందిస్తామని, సమాజ సేవే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గురజాల లక్ష్మి, గురజాల సందీప్, కోరి శ్యామల, బొడ్డు సౌజన్య, దేరంగుల సుజాత, రెడ్డి బోయిన రేణుక, బాడిశ పార్వతి లక్ష్మి, బానోత్ కిషన్ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



# ఆగస్టు 15లోపు డివిజన్ కమిటీలు పూర్తి చేయాలి: అంజన్ కుమార్

కరీంనగర్ ఆగస్టు 05 నీలగిరి వార్త

కరీంనగర్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ డివిజన్ అధ్యక్షులు ఆగస్టు 15లోపు డివిజన్ కమిటీలను పూర్తి చేసి నగర కాంగ్రెస్ కార్యాలయానికి అందజేయాలని ఆదేశించారు. మహిళలకు 33 శాతం ప్రాధాన్యతతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ 21 మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి నెల మూడు సమావేశాలు నిర్వహించాలని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ ను ప్రతిష్టాత్మకంగా తీసుకుని అర్హులైన ప్రతి



ఓటరును నమోదు చేయించాలని పిలుపునిచ్చారు. వరుసగా మూడు కార్యక్రమాలకు గైర్హాజరయ్యే డివిజన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమ్మవారికి గంగపుత్ర సంఘం వారి ఆషాడ బోనాలు

నీలగిరి వార్త:

మెట్ పల్లి పట్టణ గంగాపుత్ర సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రోజున మహాలక్ష్మి అమ్మవారికి ఆషాడ మాస బోనాల పండుగను పురస్కరించుకొని పట్టణ గంగ పుత్ర సంఘ సభ్యులు గుల్లెండ్లతో ఊరేగింపుగా ఊరి పోచమ్మ తల్లివారికి చావడి వద్ద భూమాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు. మా లక్ష్మి అమ్మవారికి బోనాలతో, బెల్లపు అన్నం పరమాన్నం నైవేద్యంతో మొక్కులు చెల్లించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం అమ్మవారికి ఆషాడంలో మొదటి బుధవారం రోజున గొల్లెళ్లతో ఊరేగింపుగా వెళ్లి మహాలక్ష్మిఅమ్మవారికి బోనంతో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక అధ్యక్షులు పర్రే శంకర్, గంగపుత్ర సంఘ అధ్యక్షులు ఆర్మూర్ నరేందర్, మాన్కాల చిన్నయ్య, పర్మి నరసయ్య ఆర్మూర్ రాజేష్, పారుపల్లి శంకర్, పారుపల్లి కిషన్, పారుపల్లి రమేష్, నాగయ్య, దీపక్,బొబ్బిలి శ్రీనివాస్, లోకేష్, రవి, పోచయ్య, ఆర్మూర్ రాజేష్, రాజేశ్వర్, వాల్ గోట్ సాయిలు, గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# ఎకో పార్క్, నర్సరీని పరిశీలించిన ఫారెస్ట్రీ అడ్వైజర్

నీలగిరి వార్త.

రామగుండం-3 ఏరియాలో అభివృద్ధి చేస్తున్న ఎకోపార్క్‌ను బుధవారం సింగరేణి ఫారెస్ట్రీ అడ్వైజర్ శ్రీ మోహన్ చంద్ర ఫర్గెన్, రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ సుంకర మధుసూదన్ కలిసి పరిశీలించారు. ఎకో పార్కులో జరుగుతున్న సుందరీకరణ పనులను పరిశీలించి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు పార్కును మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆర్.జి.త్రీ ఏరియా నర్సరీని పరిశీలించి, ఈ సంవత్సరం ప్లాంటేషన్‌కు ఉపయోగపడే నాణ్యమైన మొక్కలను సార్టింగ్, గ్రేడింగ్ చేసి ప్రత్యేకంగా ఉంచాలని సూచించారు. ఈ ఏడాది ప్లాంటేషన్ అవసరాలకు వినియోగించిన తర్వాత మిగిలిన మొక్కలను పెద్ద సైజు బ్యాగుల్లోకి మార్చి, వచ్చే సంవత్సరం, ఆపై సంవత్సరాల ప్లాంటేషన్ కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా సంరక్షించాలని సూచించారు. అదేవిధంగా ఏరియాలో చేపడుతున్న ఓబీ డంప్ ప్లాంటేషన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మొక్కలు, కూలీల రవాణాకు ఆటంకం లేకుండా సంబంధిత ప్రాజెక్ట్ అధికారులు ఓబీ డంపులపై అవసరమైన అప్రోచ్ రోడ్లను ఎప్పటికప్పుడు ఏర్పాటు చేసి, సీజన్‌ను సద్వినియోగం చేసుకుంటూ ప్లాంటేషన్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో ఫారెస్ట్రీ ఏజీఎం శ్రీ బానోత్ కర్ణ, ఫారెస్ట్



# శిశువు పుట్టిన గంట లోపు ముర్రుపాలు పట్టించాలి:

## (ఐసిడిఎస్ సిడిపిఓ) నర్సింగరాణి:

నీలగిరి వార్త

రామడుగు మండలం వెదిర అంగన్వాడి కేంద్రంలో గ్రామ సర్పంచ్ అంజన్ కుమార్ అధ్యక్షతన తల్లిపాల వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా (ఐసిడి ఎస్ సిడిపిఓ) నర్సింగరాణి మేడం మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే త్రాగించాలని ఆరు నెలల తర్వాత నుండి తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం ఇవ్వాలని ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల వరకు బాలామృతం తినిపించాలి మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలని తప్పకుండా అంగన్వాడికి పంపించాలని తల్లులకు సూచించారు. ఎంపీడీవో రాజేశ్వరి మాట్లాడుతూ తల్లులకి పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక పోషణ అభియాన్ రోమీల మేడం ఆరోగ్య సిబ్బంది ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు సునీత పద్మ శ్వేత విజయ గౌతమి వివో లు తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.




# కమాన్‌పూర్‌లో కుక్కలు, కోతుల బెడద..

## సమస్య పరిష్కారానికి చర్యలు

నీలగిరి వార్త

కమాన్‌పూర్ మండలంలో వీధి కుక్కలు, కోతుల సంచారం పెరగడంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. బుధవారం రెండు వేర్వేరు ఘటనల్లో కుక్కలు ద్విచక్రవాహనాలకు అడ్డుగా రావడంతో వాహనదారులు కిందపడిపోయి గాయపడ్డారు. మరో ఘటనలో ఎండి సమీర్ నాలుగేళ్ల కుమారుడిపై కుక్క దాడి చేయడంతో బాలుడి ముఖానికి గాయాలయ్యాయి. అలాగే మండల కేంద్రానికి చెందిన మంథని నరేష్‌పై కోతులు దాడి చేసి కరిచాయి. ఈ ఘటనల నేపథ్యంలో స్పందించిన కమాన్‌పూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, కమాన్‌పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, వీధి కుక్కలు, కోతుల సమస్య ఒక్క గ్రామానికే పరిమితం కాకుండా, మండల వ్యాప్తంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపారు. ఈ సమస్యను మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) సాదినేని ప్రియాంక దృష్టికి తీసుకెళ్లి చర్చించినట్లు వెల్లడించారు. ఎంపీడీవో సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ వీధి కుక్కల నియంత్రణ, కోతుల బెడద నివారణకు తగిన చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత శాఖలను కోరినట్లు పేర్కొన్నారు. మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిన్నారులు ఒంటరిగా బయట తిరగకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు



# లాంగ్ వాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి:

## డైరెక్టర్ ఆపరేషన్స్

నీలగిరి వార్త.

నిర్దేశించిన సమయంలో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్య నారాయణ అన్నారు. వారు బుధవారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన సమయంలో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయడానికి తీసుకొంటున్న చర్యలను వివరించారు. అనంతరం డైరెక్టర్ ఆపరేషన్స్ లాంగ్వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పురోగతి, 4వ ప్యానెల్ తయారీ పనుల పై చర్చించి, భద్రత పై పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. తదుపరి వారు గనిలోనికి వెళ్లి పాత లాంగ్ వాల్ పనులను, నూతన ప్యానల్ పనులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ లాంగ్వాల్ సాల్వెజింగ్ పనులు భద్రత తో నిర్దేశించిన సమయంలో పూర్తిచేసి, లాంగ్ వాల్ నుండి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. వారితో పాటు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, రామగుండం-2 ఏరియా జనరల్ మేనేజర్ టి.లక్ష్మీపతి గౌడ్, ఏరియా ఇంజినీర్ వి.దూప్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురాం, మేనేజర్ పెంచలయ్య, సర్వే అధికారి హన్మండ్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి నైనిష ఫౌండేషన్ రూ.3 వేల ఆర్థిక సాయం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం, మణుగూరు మండలం కూనవరం గ్రామపంచాయతీకి చెందిన దేరంగుల నాగ వరప్రసాద్ ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితిలో ఉండటంతో దయనీయ స్థితికి చేరుకుంది. ఈ విషయం తెలుసుకున్న నైనిష ఫౌండేషన్ సభ్యులు వెంటనే స్పందించి, దేరంగుల నాగ వరప్రసాద్ వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.3,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నైనిష ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నైనిష ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మట్టపల్లి సాగర్ యాదవ్, అడ్వకేట్ ఈర్ల రాము, జర్నలిస్ట్ మిట్టపల్లి గోపి, మాదాడి రాజేష్, పాయం ప్రవీణ్, బత్తిని సుదీప్, లోహిత్ తదితరులు పాల్గొన్నారు.



# చేయూతే...! చైతన్యం..!! అంగవైకల్యుడికి ఎలక్ట్రిక్ వీల్‌చైర్ బహుకరణ....

మిత్రుల మానవత్వం.. అంగవైకల్యుడి జీవితంలో కొత్త వెలుగు...

మస్కులర్ డిస్ట్రోఫీతో మంచానికే పరిమితమైన యువకుడికి ఎలక్ట్రిక్ వీల్‌చైర్ బహుకరణ

సీఐ సైదులు గౌడ్ ఆధ్వర్యంలో మిత్రుల సేవా కార్యక్రమం..

పలువురి ప్రశంసలు...

నీలగిరి వార్త:



సమాజంలో మానవత్వం ఇంకా సజీవంగానే ఉందని మరోసారి నిరూపించిన సంఘటన సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం మంగళకుంట తండాలో చోటుచేసుకుంది. మస్కులర్ డిస్ట్రోఫీ (నరాల బలహీనత) వ్యాధితో బాధపడుతూ కదలలేని స్థితిలో ఉన్న ఓ ఉన్నత విద్యావంతుడికి మిత్రులందరి సహకారంతో ఎలక్ట్రిక్ వీల్‌చైర్‌ను బహుకరించారు. బాధితుడి పరిస్థితిని తెలుసుకున్న మిత్రులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి ఎలక్ట్రిక్ వీల్‌చైర్‌ను కొనుగోలు చేశారు. అనంతరి సమక్షంలో వీల్‌చైర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సీఐ సైదులు గౌడ్ మాట్లాడుతూ, అవసరంలో ఉన్న వారికి చేయూత అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మిత్రుల సేవాభావం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు నీలం శేఖర్, జైలు వార్డెన్ తిరుమల్ యాదవ్, జేఎల్ఎం యాదగిరి, వేముల సైదులు, శివ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ వారి బోనం వేడుకల్లో పాల్గొన్న డైరెక్టర్ ఆపరేషన్స్

నీలగిరి వార్త.

సింగరేణి సంస్థ పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీ ఆర్జీ 3 పరిధిలోని అడ్రియాల లాంగ్ వాల్ గని ఆవరణలో శ్రీ శక్తి మాత, అడ్రియాల పోచమ్మ అమ్మ వార్లకు బుధవారం బోనాలను సమర్పించే వేడుకల్లో డైరెక్టర్ ఆపరేషన్ శ్రీ ఎల్.వి.సూర్య నారాయణ పాల్గొని బోనం సమర్పించడం జరిగింది. అలాగే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారితోపాటు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, రామగుండం -2 ఏరియా జనరల్ మేనేజర్ టి.లక్ష్మీపతి గౌడ్, ఏరియా ఇంజినీర్ వి.దూప్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురామ్, మేనేజర్ పెంచలయ్య, సంక్షేమ అధికారి మధు, పిట్ సెక్రెటరీలు గంగాధర్, కొమురయ్య, లతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, పాల్గొన్నారు




# నారాయణ పూర్ సర్పంచ్ భర్త ధీకొండ మధు ఆత్మహత్యా యత్నం

## --హాస్పిటల్‌లో పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

నీలగిరి వార్త

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్ గ్రామంలో తీవ్ర కలకలం రేగింది. నారాయణపూర్ సర్పంచ్ భర్త ధీకొండ మధు ఆత్మహత్యా ప్రయత్నానికి పాల్పడ్డారు. గ్రామ సభల నిర్వహణలో పలువురు కొందరు నాయకులు చేసిన మానసిక ఒత్తిడి వల్ల ఆత్మ హత్య యత్నం చేసున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ధీకొండ మధు కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్' లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వెంటనే ఆసుపత్రికి చేరుకున్నారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న మధును పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి కోసం నిర్వహించే గ్రామ సభల్లో రాజకీయ కక్షలతో ఇబ్బంది పెట్టడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితుడి కుటుంబానికి తాము అండగా ఉంటామని, ఈ ఘటనకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.



# అంతర్రాష్ట్ర నేరాలకు పాల్పడిన ముఠా పట్టివేత

### మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఐదుగురు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలో నేరాల నియంత్రణ, ప్రజల ఆస్తులకు రక్షణే ధ్యేయంగా కామారెడ్డి జిల్లా పోలీసులు విస్తృత తనిఖీలు చేస్తున్నారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ మధుసూదన్ పర్యవేక్షణలో టౌన్ ఇన్‌స్పెక్టర్ నరహరి నేతృత్వంలోని ప్రత్యేక బృందం నిర్వహించిన విస్తృత తనిఖీలలో పలు రాష్ట్రాల్లో నేరాలకు పాల్పడుతున్న 5-సభ్యుల అంతర్రాష్ట్ర నేర ముఠా పోలీసుల వలలో చిక్కింది. రాత్రింబవళ్లు చేపట్టిన వాహన తనిఖీలు, సాంకేతిక ఆధారాలు మరియు ఫింగర్‌ప్రింట్ ధృవీకరణ సహాయంతో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు, నిందితుల నుంచి రూ. 4000/- నగదు మరియు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.కేసు వివరాలుతేదీ 04-08-2026న కామారెడ్డి పట్టణంలోని జయశంకర్ కాలనీకి చెందిన అజ్జన్ నిరేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లగా, గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి ఇంట్లోని వస్తువులను చెల్లాచెదురు చేసి, టీవీ సమీపంలో ఉంచిన రూ. 2,000 నగదును దొంగిలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి వెంటనే దర్యాప్తు ప్రారంభించారు.సీసీటీవీ ఫుటేజీలు ఇతర సాంకేతికత ద్వారా ఇట్టి నేరంలో కొందరు బయట వ్యక్తుల కదలికలు అనుమానస్పదముగా ఉన్నట్టు గుర్తించి వారిని పట్టుకొనుటకు విస్తృత తనిఖీలు చేపట్టడం జరిగింది. కామారెడ్డి రైల్వే స్టేషన్ వద్ద నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో తెల్లవారుజామున అనుమానాస్పదంగా సంచరిస్తున్న (5) గురిని పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వేలిముద్రలను పరిశీలించగా, గత నేరచరిత్ర ఉన్నట్లు గుర్తించారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా పలు రాష్ట్రాల్లో చేసిన నేరాలను అంగీకరించటంతో పాటు కామారెడ్డిలో ఇంటి చోరీ చేసినారని మరికొన్ని ఇండ్లలో చేద్దామని అనుకోగా పోలీసు పెట్రోలింగ్ వారు కనబడగా వారిని చూసి పారిపోయారు అని తెలిపినారు. విచారణలో నిందితులు ఒక అంతర్రాష్ట్ర ముఠాగా ఏర్పడి వివిధ రాష్ట్రాల్లో సంచరిస్తూ బ్యాంకులు, ఏటీఎంలు, మార్కెట్లు, బస్టాండ్లు, రద్దీ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని నేరాలకు పాల్పడుతున్నట్లు తేలింది. ప్రజల దృష్టిని మరల్చేందుకు "హాత్ సఫాయి", "బాబాగిరి", నకిలీ నోట్ల తనిఖీ పేరుతో మోసపూరిత పద్ధతులను వినియోగించి నగదు, బంగారు ఆభరణాలను అపహరించేవారు. రాత్రి సమయాలలో ఇంటి దొంగతనములు చేసేవారు, అవసరమైనప్పుడు కత్తులతో బెదిరించి దోపిడీలకు పాల్పడటం కూడా వీరి ప్రధాన నేర విధానంగా విచారణలో వెల్లడైంది. విచారణలో నిందితులు 27-07-2026న మహారాష్ట్ర నుంచి కామారెడ్డికి చేరుకుని రద్దీ ప్రాంతాలు, బ్యాంకు పరిసర ప్రాంతాలే లక్ష్యంగా సంచరించారు. తేదీ 28-07-2026న కామారెడ్డి పట్టణంలోని




ఎస్బిఐ ఇందిరానగర్ శాఖలో బ్యాంకు నుంచి నగదు డ్రా చేసుకున్న వ్యక్తి వద్ద నుంచి హాత్ సఫాయి పద్ధతిలో రూ. 15,000 అపహరించినట్లు ఒప్పుకున్నారు. అనంతరం మహారాష్ట్రకు వెళ్ళి బల్లార్షాలో మరో వ్యక్తి వద్ద నుంచి నగదు దొంగిలించి మరలా తెలంగాణలో నేరాలు చేసేందుకు తిరిగి వచ్చారు.తేదీ 03-08-2026న నిజామాబాద్ పట్టణంలో ఒంటరిగా వెళ్తున్న వ్యక్తులను కత్తులతో బెదిరించి నగదు దోచుకున్నట్లు, అనంతరం 04-08-2026 రాత్రి కామారెడ్డిలో తాళం వేసి ఉన్న ఇంటిలో చోరీ చేసి రూ. 2,000 నగదు అపహరించినట్లు వెల్లడించారు. విచారణలో తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, గుజరాత్, ఢిల్లీ, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో ఇలాంటి నేరాలకు పాల్పడినట్లు నిందితులు అంగీకరించారు. ముఖ్యంగా బెంగళూరులోనే 50కి పైగా నేరాలు, మొత్తం వివిధ రాష్ట్రాల్లో సుమారు 80 నేరాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది.అరెస్ట్ కాబడిన నిందితుల వివరాలు మహమ్మద్ అలీ రజాక్, మహమ్మద్ నాసిర్ (50), మహమ్మద్ సాదిక్ (25), మహమ్మద్ షాహిద్ రజాక్ (32), కాంప్టీ, నాగపూర్, మహారాష్ట్ర, ఎస్.కె. ఫైజాన్ (19), పశ్చిమ బెంగాల్. వీరి వద్ద నుండి రూ. 4,000 మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం వీరి పైన .591/2026 - కామారెడ్డి .583/2026 - కామారెడ్డి .303/2026 -- టౌన్-×, నిజామాబాద్ .134/2026 , నిజామాబాద్ మహారాష్ట్ర రాష్ట్రంలోని బల్లార్షా, చంద్రపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు విచారణలో నిందితులపై గతంలో హైదరాబాద్ నగరంలోని నారాయణగూడ, చార్మినార్, మార్కెట్, ఉప్పల్ పోలీస్ స్టేషన్లతో పాటు వివిధ రాష్ట్రాల్లో కూడా చోరీ, దోపిడీ, మోసం కేసులు నమోదై ఉన్నట్లు తేలింది.ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించి అంతర్రాష్ట్ర నేర ముఠాను అరెస్ట్ చేసిన కామారెడ్డి టౌన్ ఇన్‌స్పెక్టర్ నరహరి, యస్ఐ సాయి కృష్ణ, భువనేశ్వర్ మరియు పోలీసు సిబ్బంది రాజు, సంపత్, మరియు సి సి ఎస్ అధికారులు, సిబ్బంది స్వామి,కిషన్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# భూ రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలో భూ రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా మరియు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం గాంధారి మండలం సీతాయిపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీసర్వే పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే బృందాలు చేపడుతున్న కొలతల విధానం, సరిహద్దుల నిర్ధారణ, రికార్డుల పరిశీలన తదితర అంశాలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూ యజమానులు మరియు రైతులు భూ రీసర్వే ప్రక్రియకు పూర్తిస్థాయిలో సహకరించాలని, ఏవైనా సందేహాలు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రీసర్వే పనుల్లో ఖచ్చితత్వం, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీని ద్వారా భూ సరిహద్దు వివాదాలు తగ్గి భూమిపై ఉన్న రైతులకు ఖచ్చితమైన హక్కుల నిర్ధారణ అవుతుంది కాబట్టి రైతులు ఈ కార్యక్రమానికి పూర్తిగా సహకరించాలని కోరారు.ఈ క్షేత్ర పరిశీలనలో ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ), గాంధారి తహసీల్దార్, సర్వే బృంద సభ్యులు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# సురక్షా తిరంగా - సైబర్ స్వతంత్ర తెలంగాణ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ

### సాంకేతికతతో పెరుగుతున్న సైబర్ నేరాలు - ప్రజల అప్రమత్తతే శ్రీరామరక్ష

### జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర ఐపిఎస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో, జాతీయ సైబర్ జాగృతి దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సురక్షా తిరంగా -- సైబర్ స్వతంత్ర తెలంగాణ" నెల రోజుల సైబర్ భద్రతా ప్రచారాన్ని భిక్నూర్‌లో కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సాంకేతికత అభివృద్ధితో పాటు సైబర్ నేరాలు కూడా రోజురోజుకూ కొత్త రూపాల్లో విస్తరిస్తున్నాయని తెలిపారు. ప్రజల అప్రమత్తత మాత్రమే ఈ నేరాలను నివారించేందుకు ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. ముఖ్యంగా స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్, బిజినెస్ స్కామ్‌లు, ఫేక్ లింకులు, ఓటిపి మోసాలు, కేవైసీ అప్‌డేట్ నాటకాలు, డిజిటల్ అరెస్ట్ బెదిరింపులు మరియు నకిలీ కస్టమర్ కేర్ కాల్స్ పట్ల ప్రతి ఒక్కరూ నిరంతరం జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ప్రస్తుతం కృత్రిమ మేధస్సు వాడకం పెరుగుతున్న తరుణంలో, దాని ద్వారా వచ్చే డీప్‌ఫేక్ వీడియోలు, నకిలీ వాయిస్ కాల్స్ మరియు సోషల్ మీడియా మోసాలు ఎక్కువవుతున్నాయని ఎస్పీ వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత, ఉద్యోగార్థులు పార్ట్ టైమ్ జాబ్స్, పెట్టుబడుల ఆఫర్లు, అపరిచిత సందేశాలు, క్యూఆర్ కోడ్‌లను పూర్తిగా ధృవీకరించుకోకుండా నమ్మకూడదని తెలిపారు. అంతేకాకుండా, ఓటిపి,ఎటిఎం పిన్, సి వి విబ్యాంక్ ఖాతా వివరాలు లేదా పాస్‌వర్డ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని కోరారు.ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే సమయం వృథా చేయకుండా 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. మోసం జరిగిన వెంటనే త్వరగా ఫిర్యాదు చేస్తే, నేరగాళ్లు కాజేసిన నగదును స్తంభింపజేసి తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని స్పష్టం చేశారు.కార్యక్రమంలో భాగంగా సైబర్ భద్రత ప్రతిజ్ఞ చేయించడంతో పాటు సంబంధిత పోస్టర్లు మరియు కరపత్రాలను ఆవిష్కరించారు. ఆగస్టు నెల పొడవునా జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు,









బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు, స్వయం సహాయక సంఘాలు మరియు గ్రామ పంచాయతీలలో విస్తృత స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. "సురక్షా తిరంగా" కార్యక్రమాన్ని విజయవంతం చేసి సైబర్ నేరాల రహిత కామారెడ్డిని నిర్మించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, భిక్నూర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ నరేష్, సైబర్ క్రైమ్ ఎస్బిఐ నరేష్, భిక్నూర్ ఎస్ఐ అనిల్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణలో పారిశుద్ధ్య పనులు..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

: మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు పారిశుద్ధ్య పనుల పై ప్రత్యేక దృష్టి పెట్టారు. కురుస్తున్న వర్షాలకు మున్సిపాలిటీ పరిధిలో జాతీయ రహదారికి రెండు వైపుల వెలసిన నూతన నిర్మాణాల్లో ఎక్కడి అక్కడ నీరు నిలిచిపోవడం కనిపిస్తుంది. గిరిజన భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేసి ఇవ్వడం లేదా భూములు అమ్మకాలు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారుల ధన దాహానికి స్థానిక గడిచిన పదేళ్ల కాలంలో ప్రజలు ఘోరంగా మోసపోయి బాధితులు మిగిలారు. కాలువల నిర్మాణం లేక కొద్దిపాటి వర్షాలకు వరద నీరు నిలిచిపోవడంతో కాలనీలకు కాలనీ వ్యాప్తంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ స్తంభాలకు వరద నీరు తాకడం పొంచివున్న ప్రమాదాల విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు జేసిబి వాహనాలను ఏర్పాటు చేయడం, విద్యుత్ సిబ్బంది సమన్వయంతో సమస్యలున్న పరిష్కరిస్తున్నారు. కమిషనర్ వెంట అధికారులు, ఉద్యోగులు ఈ. వసంత్, బుర్ల లింగయ్య, మేకల నరేష్, మున్సిపాలిటీ సిబ్బంది, నాయకులు, కాలనీవాసులు ఉన్నారు.



# లక్ష్మణ్ మృతి తీరనిలోటు.

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రిలో నివాసం ఉంటున్న వేముల లక్ష్మణ్ మంగళవారం సాయంత్రం బలవన్మరణానికి పాల్పడ్డారు. బెల్లంపల్లి, మంచిర్యాల, మందమర్రిలో రెండు దశాబ్దాలుగా హోంగార్డ్ విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ అందరికి సుపరిచితమైన వ్యక్తిగా నిలిచారు. లక్ష్మణ్ మరణ వార్త తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఓదెలు, హోంగార్డ్ అసోసియేషన్ నుండి ఆర్.ఐ బేర పెద్దయ్యా, ఏ.ఆర్ ఎస్పై రామ్ సింగ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. లక్ష్మణ్ మృతదేహం వద్ద నివాళులు అర్పించి బాధిత కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.



# భారీ వర్షాల తర్వాత అంటువ్యాధుల నివారణకు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో నీటి కలుషితం, చెత్త పేరుకుపోవడం, నిల్వ నీరు ఏర్పడటం, దోమల వ్యాప్తి వంటి కారణాలతో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విజ్ఞప్తి చేశారు.ప్రజలు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్య రక్షణతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా ఈ క్రింది జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. తాగునీటిని తప్పనిసరిగా మరిగించి లేదా శుద్ధి చేసిన తర్వాత మాత్రమే తాగాలి. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, చెత్తను నిర్ణీత ప్రదేశాల్లోనే వేయాలి. కాలువలు, డ్రైనేజీలు మూసుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలి. నిల్వ నీరు లేకుండా చూసుకొని దోమల నివారణ చర్యలు చేపట్టాలి. తాజాగా వండిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. బహిరంగ ప్రదేశాల్లో విక్రయించే ఆహారాన్ని వీలైనంత వరకు నివారించాలి. సబ్బుతో తరచూ చేతులు కడుక్కోవడం అలవాటు చేసుకోవాలి. తడి దుస్తులను వెంటనే మార్చుకొని శరీరాన్ని పొడిగా ఉంచుకోవాలి. జ్వరం, విరేచనాలు, వాంతులు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రి లేదా వైద్యుడిని సంప్రదించాలి.లి పాఠశాలలు, కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, గృహాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి.జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు పరిశుభ్రత కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని, ప్రజలు కూడా వాటిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కోరారు."పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కాపాడితే అంటువ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చు. మీ ఆరోగ్యం -- మీ కుటుంబ ఆరోగ్యం -- మన జిల్లా ఆరోగ్యం. అందరం కలిసి పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన కామారెడ్డి జిల్లాను నిర్మిద్దాం." అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కామారెడ్డి అభివృద్ధికి భారీ నిధులు సాధించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**అహర్నిశలు శ్రమించి పలు శాఖల ద్వారా కోట్లాది రూపాయల నిధుల మంజూరు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మంత్రి సీతక్కకు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘన సన్మానం -- ఆర్‌డబీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,కామారెడ్డి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నిరంతరం కృషి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల మంత్రులతో సమన్వయం చేసి కోట్లాది రూపాయల అభివృద్ధి నిధులను సాధిస్తున్నారు. ఆయన నిరంతర కృషి ఫలితంగానే కామారెడ్డి నియోజకవర్గంలోని పలు గ్రామాల అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.75.19 కోట్ల నిధులు మంజూరయ్యాయి.ఈ నిధులతో హామ్ ఏజెన్సీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆధ్వర్యంలో కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి ఘనంగా సన్మానించి, కామారెడ్డి అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు మంజూరు చేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా కామారెడ్డి నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధి కోసం రూ.30 కోట్ల నిధులు మంజూరు చేసిన రోడ్లు--భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి కూడా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఫోన్ ద్వారా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ నిధులతో నియోజకవర్గంలోని పలు ప్రధాన రహదారుల నిర్మాణం, అభివృద్ధి పనులు వేగవంతం కానున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా షబ్బీర్ మాట్లాడుతూ,కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం మరిన్ని నిధులను రాష్ట్ర ప్రభుత్వం నుంచి తీసుకురావడానికి తాను నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. త్వరలోనే ఎఫ్‌డీఏ నిధుల కింద రూ.25 కోట్లు, మరో రూ.20 కోట్లు, అలాగే సీఆర్ఆర్ నిధుల కింద అదనంగా రూ.32 కోట్లు కూడా మంజూరు కానున్నాయని వెల్లడించారు.ముఖ్యమంత్రి నాయకత్వంలో కామారెడ్డిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని, గ్రామీణ మౌలిక సదుపాయాలు, రహదారులు, తాగునీరు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు.కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అహర్నిశలు శ్రమిస్తూ వివిధ శాఖల మంత్రులతో నిరంతరం సమన్వయం చేసి భారీ మొత్తంలో నిధులు మంజూరు చేయించడాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అభినందించారు.రానున్న రోజుల్లో కూడా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి కామారెడ్డిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుందని షబ్బీర్ తెలిపారు.



# మృతుడి కుటుంబానికి చెక్కులు..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

గని ప్రమాదంలో మృతి చెందిన రసపల్లి శ్రావణ్ కుమార్ కుటుంబానికి చెక్కులు అందజేసిన అధికారులు. మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా కే.కే5 గని పై బుధవారం కే.కే గ్రూప్ ఏజెంట్ అబ్దుల్ ఖాదిర్, గని అధికారి శంభు నాథ్ పాండే చేతుల మీదుగా బాధిత కుటుంబానికి 20 లక్షల చెక్కులను అందజేశారు. అధికారులు మాట్లాడుతూ కార్మికుల విరాళం పది లక్షల చెక్కు, మ్యాచింగ్ గ్రాంట్ ఎఫ్.డి.ఆర్ పది లక్షల రూపాయల చెక్కులను అందిస్తున్నట్లు తెలిపారు. కార్మికుడి మృతి బాధిత కుటుంబానికి సింగరేణి సంస్థకు తీరని నష్టం అన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవడంలో కార్మికులు, యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చీకటి రమేష్, ఆకుల రవళి సీనియర్ పర్సనల్ అధికారి, పిట్ సెక్రటరీ, గాండ్ల సంపత్, ఉద్యోగులు, తోటి కార్మికులు పాల్గొన్నారు.



# పెద్ద చెరువును పరిశీలించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచనలుజిల్లాలో కొనసాగుతున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ కామారెడ్డి పట్టణంలోని పెద్ద చెరువును సందర్శించి, పొంగిపొర్లుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా చెరువు పరిసర ప్రాంతాల్లో ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదకర ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. హెచ్చరిక బోర్డులు, బ్యారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజలు చెరువు వద్దకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, కామారెడ్డి టౌన్ ఎస్‌హెచ్‌వో శ్రీహరి, కామారెడ్డి రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, దేవునిపల్లి ఎస్ఐ రంజిత్, పోలీసు సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





# సీపీఐ ప్రచార జాతా, 'చలో ఢిల్లీ' ని జయప్రదం చేయండి

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ**

**కామారెడ్డి జిల్లా సిపిఐ కార్యవర్గ సమావేశం నిర్వహణ**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయంలో కామారెడ్డి జిల్లా సిపిఐ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ. హాజరై ఆమె మాట్లాడుతూ, సిపిఐ ప్రచార జాత ను జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 1న దేశ రాజధాని ఢిల్లీలో లక్షలాదిమంది తో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను ఇచ్చి గద్దెనెక్కిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు నిత్యవసర ధరలు తగ్గించడంలో విఫలమైందని కేంద్ర ప్రభుత్వము విధానాల వల్ల అన్ని నిత్యవసర వస్తువులు ధరలు పెరిగాయని విద్యా వ్యవస్థను మొత్తము భ్రష్టు పట్టించిందని ఆమె అన్నారు. యువజన,కార్మిక, రైతు, వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని వీటన్నిటి ఫలితమే నేడు ప్రజలు పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ సిద్ధమైందని అన్నారు. ధరలను పెంచి టాక్స్ ల పేరుతో ప్రజల నుండి. వ్యాపారుల నుండి వసూలు చేస్తున్నారని. లక్షలా కోట్లతో ప్రభుత్వ రంగ సంస్థలను తన మిత్రుడైన ఆదాని అంబానీ లకు మోడీ అమ్మేశారని దీనివల్ల నేడు అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలమైందని. ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రచారం చేస్తూ సెప్టెంబర్ న ఒకటోన తేదీన చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని అదేవిధంగా ఈనెల 8వ తేదీ నుండి కామారెడ్డి జిల్లా బాన్సువాడ కేంద్రం నుండి ప్రచార యాత్ర నిర్వహిస్తున్నట్లు




ప్రజల సమస్యల పైన ప్రచార జాత అందరు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పెరిగిన ధరలను తగ్గించాలని అదేవిధంగా వ్యవసారంగాన్ని కాపాడాలని అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వ్యవసాయ చట్టాలను కార్మిక చట్టాలను కుదించిన కేంద్ర ప్రభుత్వం కార్మిక రంగానికి 12 గంటలు పని చేయించడానికి నిరసిస్తూ ప్రచార జాత అనంతరం ఒకటవ తేదీన సెప్టెంబర్ లో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ, సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్.దశరథ్, సిపిఐ కామారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శులు పి.బాలరాజ్, దుబాస్ రాములు. ఎం రాజమణి ప్రవీణ్. ఎం దేవయ్య శివప్రసాద్ సంపత్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాం లను సకాలంలో అందించాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త'**

జిల్లాలోని ప్రభుత్వ, సంక్షేమ, రెసిడెన్షియల్ విద్యాసంస్థల విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలను సకాలంలో కుట్టించి పాఠశాలల వారీగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లాలో యూనిఫాంల కటింగ్ మరియు స్టిచింగ్,పై గాంధారి మండలంలోని యూనిఫాం కటింగ్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. అక్కడ మహిళా టైలర్లతో నేరుగా మాట్లాడి, యూనిఫాంల కటింగ్ ప్రక్రియ, పనిలో ఎదురవుతున్న ఇబ్బందులు, వస్త్రాల లభ్యత, కొలతల ప్రకారం కటింగ్, రోజువారీ ఉత్పత్తి సామర్థ్యం వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మహిళా టైలర్లను అభినందిస్తూ, వారి ద్వారా నాణ్యతకు ఎలాంటి రాజీ పడకుండా ప్రతి విద్యార్థికి సరైన కొలతలతో యూనిఫాంలను కుట్టించి, నిర్ణీత గడువులోగా పాఠశాలల వారీగా పంపిణీ చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మహిళా టైలర్లకు ఉపాధి కల్పిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.జిల్లాలోని వివిధ శాఖల ఆధ్వర్యంలో యూనిఫాంల పంపిణీ పురోగతిని సమీక్షించిన కలెక్టర్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో యూనిఫాంల మొదటి జత పంపిణీ పూర్తయినందుకు సంబంధిత అధికారులను అభినందించారు. మిగిలిన ప్రభుత్వ, సంక్షేమ పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న యూనిఫాంల స్టిచింగ్ పంపిణీని వేగవంతం చేసి ప్రతి విద్యార్థికి సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో మొత్తం 959 విద్యాసంస్థలు/పాఠశాలలు, హాస్టళ్లలో 89,279 మంది విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన యూనిఫాంలు అందేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, ఎలాంటి జాప్యం లేకుండా పంపిణీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్,ఎల్లారెడ్డి రెవిన్యూ డివిజనల్ అధికారి, డీపీఎం,స్త్రావీ తహసీల్దార్,ఎజూనశీ ,ఎవశీ వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యాశాఖ, సంక్షేమ శాఖలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి.

**నీలగిరి వార్త.**

కమాన్ పూర్ గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి అని గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు. బుధ వారం రోజున రంగు సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయం కమాన్ పూర్ యందు అభివృద్ధి పనులపై గ్రామ సభ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. అలాగే ఎక్స్ రోడ్ వద్ద బస్సు షెల్టర్ మరియు పెంచికలపేట రోడ్డు పూర్తి చేయించడం జరిగిందని అన్నారు. మరిన్ని నిధులతో రాబోయే రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఎన్ పి డి సి ఎల్ కమాన్ పూర్ సెక్షన్ ఏఈ తూర్పాటి స్వామి, వార్డు సభ్యులు పంజా సాయిరాం, పచ్చునూరి రాజ్ కుమార్, బోగే లక్ష్మీ, మేరుగు కుమార్, గోడిసెల లింగస్వామి, తూటి రాజు పంచాయతీ కార్యదర్శి రాము, జి పి ఓ రాజేందర్, , లైన్ మెన్ ఓదెలు, ఏ ఈ ఓ నవీన్, ఏఎన్ఎం శ్రీలత, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్స్, వివో ఏ లు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రైతులకు బహు ఆదాయం..

**ఆయిల్ ఫామ్ సాగు.**

**ఉద్యానవన అధికారి జ్యోతి.**

**నీలగిరి వార్త**



రైతులకు బహు ఆదాయం ఆయిల్ ఫామ్ సాగు అని ఉద్యానవన అధికారి జ్యోతి తెలిపారు.రామగుండం, మంథని డివిజన్‌ల ఆయిల్‌పామ్ రైతులకు ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులకు , ఆయిల్‌పామ్ పంటలో పరాగసంపర్కం జరగడానికి అత్యంత ముఖ్యమైన పాత్ర పోషించే వీవిల్స్/ కీటకం వేసవి కాలంలో ఎండ తీవ్రత ఈ సంవత్సరం ఎక్కువగా నమోదు అయింది కావున తగిన స్థాయిలో కీటకము ఉత్పత్తి కాకపోవడం వల్ల ప్రస్తుతం ప్రారంభ దశలో ఏర్పడుతున్న గెలలు సరైన పరాగసంపర్కం జరగక గెలలు ప్రారంభ దశలో అభివృద్ధి జరగడం లేదు అని పేర్కొన్నారు.ప్రస్తుతం ఎల్-నినో ప్రభావం కారణంగా సాధారణం కంటే వర్షపాతం తక్కువగా నమోదవడంతో వీవిల్స్ ఉద్భతి పెరగడంలో ఆలస్యం ఏర్పడింది అని తెలిపారు. ఈ పరిస్థితి పెద్దపల్లి జిల్లాలోనే కాకుండా పలు ప్రాంతాల్లో కూడా కనిపిస్తోంది అని పేర్కొన్నారు.ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని, ఇప్పటికే వీవిల్స్ సమృద్ధిగా ఉన్న ఇతర జిల్లాల్లోని, పెద్ద ఆయిల్‌పామ్ తోటల నుండి వీవిల్స్‌ను సేకరించి, రామగుండం మరియు మంథని డివిజన్‌ల పరిధిలోని ఆయిల్‌పామ్ తోటల్లో వచ్చే రెండు నుండి మూడు వారాల లో విడుదల చేయడం జరుగుతోంది అని తెలిపారు. దీని ద్వారా తోటల్లో వీవిల్స్ సంఖ్య క్రమంగా పెరిగి, పరాగసంపర్కం మెరుగుపడి, గెలల దిగుబడి పెరిగే అవకాశం ఉంది అది స్పష్టం చేశారు.అందువల్ల రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా తమ ఆయిల్‌పామ్ తోటల్లో సక్రమంగా నీటి యాజమాన్యం, ఎరువుల నిర్వహణ చేపడుతూ, ఉద్యాన శాఖ అధికారులు మరియు కంపెనీ ఫీల్డ్ సిబ్బంది సూచనలను పాటించాలని కోరుతున్నాము అన్నారు.

# సందీప్ కిషన్ సరికొత్త చిత్రం కరికాల

యంగ్ హీరో సందీప్ కిషన్ తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. విభిన్న కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన, ఇప్పుడు పీరియాడిక్ యాక్షన్ జానర్‌లోకి అడుగుపెడుతున్నారు. తాజాగా 'కరికాల' అనే భారీ చిత్రాన్ని అధికారికంగా ప్రకటిస్తూ మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్ విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారి సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఇటీవలి కాలంలో పీరియాడిక్ కథలు, రాజుల చరిత్ర, యుద్ధ నేపథ్యంతో రూపొందుతున్న సినిమాలకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. అదే తరహాలో ఇప్పుడు సందీప్ కిషన్ కూడా ఓ భారీ పీరియాడిక్ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. 'శంబాల' చిత్రంతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న యుగంధర్ ముని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై మహీధర్ రెడ్డి, రాజశేఖర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సందీప్ కిషన్ శక్తివంతమైన యోధుడి పాత్రలో కనిపిస్తున్నారు. చేతిలో కత్తి పట్టుకుని గుర్రంపై యుద్ధానికి దూసుకెళ్తున్న ఆయన లుక్ ఆకట్టుకుంటోంది. పోస్టర్‌లో ఆయన పక్కనే ఓ సింహం కనిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యుద్ధభూమి వాతావరణం, భారీ విజువల్స్, పవర్‌ఫుల్ లుక్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. పోస్టర్‌ను బట్టి చూస్తే, ఇది కేవలం యాక్షన్ సినిమా మాత్రమే కాకుండా చారిత్రక నేపథ్యంతో కూడిన ఎమోషనల్ సాగా కూడా కావచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్‌ను రెండు భాగాలుగా తెరకెక్కించనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. విడుదల తేదీలను కూడా అధికారికంగా వెల్లడించారు. 'కరికాల చాప్టర్ 1' : 2027 జూలై 2, 'కరికాల చాప్టర్ 2' : 2027 అక్టోబర్ 28 అంటే కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే రెండు భాగాలను విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేయడం విశేషం. ఇప్పటివరకు సందీప్ కిషన్ ఎక్కువగా యాక్షన్, థ్రిల్లర్, కామెడీ, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాల్లో కనిపించారు. అయితే 'కరికాల' తో తొలిసారి భారీ పీరియాడిక్ యాక్షన్ కథలో నటిస్తున్నారు.




# ఆదిపురుష్‌తో రామాయణను పోల్చవద్దు

రామాయణ విజయం సాధించాలన్న మనోజ్

బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'. ఈ సినిమా ట్రైలర్ విడుదలైన నాటి నుంచి వార్తల్లో నిలుస్తోంది. గతంలో వచ్చిన 'ఆదిపురుష్'తో ఈ చిత్రాన్ని పోలుస్తూ కొందరు పోస్ట్‌లు పెడుతున్నారు. తాజాగా ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో 'ఆదిపురుష్' రచయిత మనోజ్ దీనిపై మాట్లాడారు. 'రామాయణ'లో రావణుడి పాత్ర పోషించిన యశ్‌పై ప్రశంసలు కురిపించారు. యశ్ చాలా మంచి నటుడు. అందులో ఎలాంటి సందేహం లేదు. మన భారతీయ ఇతిహాసాన్ని ప్రపంచ వేదికపైకి

తీసుకెళ్లే ఏ సినిమాకైనా నా పూర్తి మద్దతు ఉంటుంది. 'రామాయణ' మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఈ చిత్రాన్ని 'ఆదిపురుష్'తో పోల్చొద్దు. అది ప్రేక్షకుల అంచనాలను అందుకోలేపోయింది. ఆ సినిమా కోసం ప్రతి ఒక్కరూ ఎంతో కష్టపడ్డారు. అయితే, 'ఆదిపురుష్' సంగీతం మంచి ఆదరణ సొంతం చేసుకుంది. ఇప్పుడు రామాయణ మ్యూజిక్ కూడా హిట్ కావడం నాకు చాలా ఆనందంగా ఉంది' అని మనోజ్ తెలిపారు. రణ్‌బీర్ కపూర్ రాముడిగా కనిపించనున్న రామాయణ చిత్రం రెండు భాగాలుగా రానుంది.



# మిస్సింగ్ మేఘన ..ఫస్ట్ లుక్ విడుదల

రామ్ కార్తీక్ హీరోగా, అమ్ము అభిరామి, వైదిక సెంజాలియా, అంకిత్ కొయ్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా సస్పెన్స్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ చిత్రం 'మిస్సింగ్ మేఘన'. ఫస్ట్ కాపీ మూవీస్ మరియు కేడి అండ్ కో బ్యానర్లపై పంచుమర్తి నరేష్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి వాచస్పతి దర్శకత్వం వహిస్తున్నారు. గోపరాజు రమణ, వెంప కాశి, కౌశిక్, మహిపాల్, రుచిత, నళిని, శ్రీనివాస్, అజీమ్, పండు తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ మరియు టైటిల్ రివీలింగ్ పోస్టర్ లాంచ్ కార్యక్రమం టాలీవుడ్ ప్రముఖ టెక్నీషియన్లు, సినీ ప్రముఖుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగింది. టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు వి.వి. వినాయక్ ఈ చిత్ర పోస్టర్‌ను తన చేతుల మీదుగా విడుదల చేసి సినిమా యూనిట్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాత బెక్కం వేణుగోపాల్‌తో పాటు చిత్ర బృందమంతా ఉత్సాహంగా పాల్గొంది. ఈ సందర్భంగా వి.వి. వినాయక్ మాట్లాడుతూ, బెక్కం వేణుగోపాల్, శ్రీనివాస్ ల సహకారంతో దర్శకుడు వాచస్పతి ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారని తెలిపారు. ఈ సినిమాతో హీరో రామ్ కార్తీక్, దర్శకుడు వాచస్పతిలకు మంచి పేరు రావాలని.




# విడుదలకు సిద్ధం అవుతున్న కొరియన్ కనకరాజు



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటించిన ఇండో–కొరియన్ హారర్ కామెడీ 'కొరియన్ కనకరాజు' విడుదలకు సిద్ధమైంది. దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కించిన ఈ చిత్రంలో రితికా నాయక్ హీరోయిన్‌గా నటించగా, ప్రముఖ కమెడియన్ సత్య కీలక పాత్ర పోషించారు. ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా ఇప్పటికే సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో సినిమా చూసిన వారి ఒపీనియన్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తికరంగా మారాయి. ముఖ్యంగా కామెడీ, వరుణ్ తేజ్ నటన, థమన్ సంగీతం సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయని టాక్ వినిపిస్తోంది. 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్', 'ఎక్స్‌ప్రెస్ రాజా' వంటి విజయవంతమైన కామెడీ చిత్రాలను తెరకెక్కించిన మేర్లపాక గాంధీ, మరోసారి తన మార్క్ కామెడీని ఈ చిత్రంలో చూపించినట్లు సమాచారం. సినిమా తొలి భాగం నుంచి రెండో భాగం వరకు పలు కామెడీ సన్నివేశాలు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తాయని సెన్సార్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఇంటర్వెల్ ముందు, తర్వాత వచ్చే ఎపిసోడ్లు బాగా వర్కవుట్ అయ్యాయని అంటున్నారు. అలాగే వరుణ్ తేజ్, సత్య మధ్య వచ్చే కామెడీ ట్రాక్‌తో పాటు బుల్లిరాజు పాత్ర చుట్టూ తిరిగే సన్నివేశాలు కూడా మంచి వినోదాన్ని అందిస్తాయని సమాచారం. సినిమాలో వరుణ్ తేజ్ రెండు విభిన్న కోణాలు ఉన్న పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. అనంతపురం జిల్లా పెనుగొండకు చెందిన సాధారణ యువకుడు కనకరాజు పాత్రలో ఒకవైపు కనిపిస్తే, మరోవైపు కొరియన్ గ్యాంగ్‌స్టర్ ఆత్మ ఆవహించిన తర్వాత పూర్తిగా భిన్నమైన వ్యక్తిత్వంతో కనిపించనున్నారని టాక్. ఈ రెండు పాత్రల మధ్య బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ, స్టైల్ పరంగా వరుణ్ తేజ్ మంచి వేరియేషన్ చూపించారని సినిమా చూసిన వారు చెబుతున్నారు. కంటెంట్‌కు ప్రాధాన్యం ఇచ్చే వరుణ్ తేజ్ ఈసారి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లో కూడా తన నటనతో ఆకట్టుకున్నారని సమాచారం.

సినిమా కథ ఆసక్తికరమైన కాన్సెప్ట్‌తో రూపొందినట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని కియా కంపెనీలో ఉద్యోగం కోసం కొరియా నుంచి వచ్చిన యువతి పాత్రలో రితికా నాయక్ కనిపించనుంది. ఆమెను ప్రేమించే కనకరాజు జీవితంలో అనుకోని మలుపు తిరుగుతుంది. కొరియా నుంచి వచ్చిన ఓ బాటిల్‌లో బంధించబడిన గ్యాంగ్‌స్టర్ ఆత్మ బయటకు వచ్చి కనకరాజును ఆవహిస్తుంది. ఆ తర్వాత కనకరాజు జీవితం ఎలా మారింది? ఆ ఆత్మ కొరియాతో ఉన్న సంబంధం ఏమిటి? చివరకు కథ ఎలాంటి మలుపు తిరిగింది? అనే అంశాల చుట్టూనే సినిమా సాగుతుందని తెలుస్తోంది. సినిమాకు సంగీత దర్శకుడు ఎస్. థమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలు కథకు మరింత బలం చేకూర్చాయని సమాచారం. కామెడీ తర్వాత ఎక్కువ ప్రశంసలు సంగీతానికే వస్తాయని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.

# ప్యారడైజ్‌తో పోటీ పడనున్న దోరతి మూవీ

న్యాచురల్ స్టార్ నాని హీరోగా, కయాదు లోహర్ హీరోయిన్‌గా మాస్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న భారీ చిత్రం 'ది ప్యారడైజ్'. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత ఈ క్రేజీ కాంబినేషన్‌లో సినిమా వస్తుండటంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాను సెప్టెంబర్ 25న విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే, సరిగ్గా అదే తేదీన నానితో పోటీ పడేందుకు ఆయన 'దసరా' సహనటి కీర్తి సురేష్ సిద్ధమవుతుండటం ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ కోలీవుడ్ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ తెరకెక్కిస్తున్న 'దోరతి' చిత్రంలో కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. సంగీత మాంత్రికుడు ఇళయరాజా సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ ఇప్పటికే ప్రకటించింది. ప్రస్తు తానికి ఈ రిలీజ్ డేట్‌ను తమిళ వెర్షన్ కోసం లాక్ చేసినప్పటికీ, తెలు గులోనూ ఇదే తేదీకి వస్తే బాక్సాఫీస్ వద్ద నాని సినిమాతో కీర్తి సురేష్ నేరుగా పోటీ పడాల్సి వస్తుంది. మంచి స్నేహి తులుగా ఉన్న నాని, కీర్తి సురేష్‌ల చిత్రాలు ఒకే తేదీన బరిలో నిలుస్తుం డటంతో ఈ బాక్సా ఫీస్ క్లాష్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. చివరికి ఈ సినిమాల విడుదల తేదీల్లో మార్పులు ఉంటాయా లేదా అనేదానిపై త్వరలోనే క్లారిటీ రానుంది.

